మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 01.07.2026 | సంపుటి : 01 | సంచిక : 176 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 01.07.2026 | Volume : 01 | Issue : 176 | Pages : 12 | Cost : 2/- |




# పదవి శాశ్వతం కాదు

- ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు
- పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు
- ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం
- రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం
- రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం
- బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం
- కెసిఆర్ హాయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు
- కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు
- మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు
- రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు

### శిల్పకళావేదిక రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 30 :**
పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచివాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను, మిగతాది 2లో...

### దేశ నిర్మాణంలో యువతదే
# కీలక భూమిక

- మనం అభివృద్ధి చెందడమే కాదు.. -వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి
- గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**విశాఖపట్నం,జూన్ 30 :**
దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. మిగతాది 2లో...

# జీతభత్యాల వివరాలు అందించండి..

- కేంద్ర శాఖలకు 8వ పే కమిషన్ డెడ్‌లైన్
- 8వ వేతన సంఘం ప్రక్రియలో కీలక ముందడుగు
- ఉద్యోగుల జీతభత్యాల వ్యయ వివరాలను కోరిన కమిషన్
- జూన్ 30 లోగా ఆన్‌లైన్‌లోనే డేటా సమర్పించాలని ఆదేశం
- గత మూడేళ్ల ఆర్థిక సంవత్సరాల పూర్తి వివరాలు తప్పనిసరి
- సిఫార్సుల రూపకల్పనలో ఈ సమాచారం అత్యంత కీలకం

**ముంబయి,జూన్30**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి 8వ వేతన సంఘంతన కార్యకలాపాలను కీలక దశకు చేర్చింది. ఉద్యోగుల జీతాలు, అలవెన్సులపై సిఫార్సులు చేసేందుకు ముందుగా.. ప్రభుత్వం ప్రస్తుతం ఎంత ఖర్చు చేస్తోందో స్పష్టమైన అంచనాకు రావాలని కమిషన్ భావిస్తోంది. ఇందులో భాగంగా అన్ని




# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

- తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ
- రెండు ఆడపులులలను ఇచ్చేందుకు సిఎం అంగీకారం



**ముంబయి,జూన్30 :**
మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకుమిగతాది 2లో...




# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

### సమగ్ర డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

**హైదరాబాద్,జూన్ 30 :**
ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాద పూర్వకంగా కలిసారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యలో తీసుకువస్తున్న సంస్కరణలను మిట్టల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి2లో...



# ఢిల్లీ కాంగ్రెస్ కు ఏటీఎంగా తెలంగాణ

### బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ



**హైదరాబాద్,జూన్ 30 :**
కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12 ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది.మిగతాది 2లో...

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

- భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి..
- స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు
- కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు
- మూడు నెలల్లో ఇది నాలుగోసారి
- సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు

**హైదరాబాద్,జూన్ 30**
తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయా యి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత

మిగతాది 2లో...



# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

(మొదటి పేజి తరువాయి)

చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో÷టైర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు.

'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నాయి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్?16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్‌ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది' అని పేర్కొన్నారు. స్పెయిన్, కెనడాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో




పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నారు.

ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్‌ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు. డీఆర్‌డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు. ÷రాష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు.

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య



సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# జీతభత్యాల వివరాలు అందించండి..

(మొదటి పేజి తరువాయి)

ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆన్‌లైన్ డేటా పోర్టల్‌లో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ సమాచారాన్ని అప్‌లోడ్ చేయడానికి జూన్ 30 తుది గడువుగా నిర్ణయించినట్లు 8వ పే కమిషన్ అప్‌డేట్స్‌ను పంచుకునే ఒక పోర్టల్ పేర్కొంది. ఈ ప్రక్రియలో వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, భారీ ఆర్థిక డేటా ఇమిడి ఉన్నందున, అన్ని సంస్థలు గడువులోగా ఈ పని పూర్తి చేస్తాయా? లేదా? కమిషన్ మరింత సమయం ఇస్తుందా అనేది వేచి

సమాచారమంతా తప్పనిసరిగా తమ అధికారిక ఆన్‌లైన్ డేటా పోర్టల్ ద్వారానే సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఆఫ్‌లైన్ పద్ధతిలో ఎలాంటి వివరాలను స్వీకరించబోమని స్పష్టం చేసింది. అంటే.. మంత్రిత్వ శాఖలు భౌతిక ఫైళ్లు, ఎక్సెల్ షీట్లు, ప్రింటెడ్ డాక్యుమెంట్లు లేదా ఈ-మెయిల్ ద్వారా సమాచారాన్ని పంపడానికి వీల్లేదు. కేవలం ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన డేటాను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. సిఫార్సుల రూపకల్పన కోసం ఒకే డిజిటల్ డేటాబేస్‌ను రూపొందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

నివేదికల ప్రకారం.. గత మూడు పూర్తి ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వ్యయ వివరాలను అందించాలని కమిషన్ కోరింది. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో ఉద్యోగుల జీతభత్యాలపై అయిన ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. పే మ్యాట్రిక్స్ లెవల్ 1 నుంచి లెవల్ 18 వరకు అన్ని స్థాయిలలో జీతాలు, వివిధ రకాల అలవెన్సులపై ఎంత ఖర్చు చేశారో విడివిడిగా చూపించాలి.

కేవలం మూల వేతనం ( మాత్రమే కాకుండా ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి వ్యయ వివరాలను కమిషన్ కోరింది. ఇందులో బేసిక్ పే, మిలిటరీ సర్వీస్ పే, కరవు భత్యం (డీఏ), ఇంటి అద్దె భత్యం (హెచ్‌ఆర్‌ఏ), రవాణా భత్యం (టీపీటీఏ), రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్, రైల్వే ఉద్యోగులకు రన్నింగ్ స్టాఫ్ అలవెన్సులు, నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్ (ఎన్‌పీఏ) వంటి అన్ని వివరాలు ఉండాలి. వీటికి తోడు ఉద్యోగులకు చెల్లించే ఇతర అలవెన్సుల వివరాలను కూడా పొందుపరచాలి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో అలవెన్సులపై అయిన మొత్తం ఖర్చును కూడా నివేదించాల్సి ఉంటుంది.

వేతన సంఘం తన సిఫార్సుల రూపకల్పనకు ముందు చేపట్టే అతి ముఖ్యమైన చర్యలలో ఈ డేటా సేకరణ ఒకటి. ప్రస్తుతం వివిధ పే లెవల్స్‌లో జీతభత్యాలపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో అధ్యయనం చేయడం ద్వారా, భవిష్యత్తులో చేసే సవరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక ప్రభావాన్ని కమిషన్ కచ్చితంగా అంచనా వేయగలదు. సవరించిన పే స్కేల్స్, అలవెన్సులు, ప్రభుత్వ మొత్తం వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై పటిష్టమైన సిఫార్సులు చేయడానికి ఈ సమాచారం దోహదపడుతుంది. ఈ డేటా సేకరణ పూర్తయ్యాక, కమిషన్ గణాంకాలను విశ్లేషించి, నివేదిక రూపకల్పనలో తదుపరి దశకు వెళ్లే అవకాశం ఉంది.

# దిల్లీ కాంగ్రెస్ కు ఏటీఎంగా తెలంగాణ

(మొదటి పేజి తరువాయి)



కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి దిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. దిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తి గా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపోందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీ లుగా మారుస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తున్నాం.. చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. తెలంగాణలో మరింత పెద్ద సమగ్ర డేటా సెంటర్ మరియు ఎఐ మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ , ఎఐకార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారతీ పౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామని సునీల్ మిట్టల్ తెలిపారు. ఎయిర్ టెల్ కు రెండో హెడ్ క్వార్టర్ లా హైదరాబాద్ ను చూస్తున్నామని మిట్టల్ అన్నారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచడంపైన ఆసక్తి చూపించిన సునీల్ మిట్టల్.

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల

సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

---------------

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

(మొదటి పేజి తరువాయి)

రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# పదవి శాశ్వతం కాదు

(మొదటి పేజి తరువాయి)

చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసు9రుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు.

30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు



చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో

ఇచ్చారని బీఆర్ఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మీల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆర్ఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి మీ పప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి మీకు 15 ఏళ్లు పట్టింది. కానీ ఇక్కడికి మీరా వచ్చేది? ఇక్కడ మావాళ్లు ఉన్నారు, దంచి కొడతారు' అంటూ తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దిగిపోవడానికి ఇది నీ అయ్యా జాగీరా? మేము మీకేం బానిసలం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులను వరి వేసుకుంటే ఉరే అన్న కేసీఆర్, ఆయన మాత్రం ఫార్మ్‌హౌస్‌లో వడ్లు పండించి ఏకంగా 4200 క్వింటాళ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలినా.. ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. బోరు కింద పంటలు పండినా కాళేశ్వరం మహిమ అంటూ ప్రజలను మోసం చేశారని చెప్పారు. కేసీఆర్ ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారు? పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఊరూరికి బెల్ట్ షాప్ తెచ్చి తాగుడు కల్చర్ నేర్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే చేసేదేమీ ఉండదు. వరి వేస్తే ఉరే అని బెదిరించి రైతుల పంటను కొనలేదు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ అన్నారు.. వేశారా?ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆయన చెప్పారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చాం. మహిళలకు ఉచిత ప్రయాణం ఇస్తున్నామని ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారు. మహిళలతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి యజమానులుగా



చేశాం. రెండేళ్లలోనే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడ్డాయి. రైతుల వరిసాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలి. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అనుకునేలా చేస్తున్నాం. 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9వేల కోట్లు వేస్తాం. ఒక్కో సమస్యను చక్కబెట్టుకుంటూ సంక్షేమం కొనసాగిస్తున్నాం. సాగు పనులు మొదలయ్యే నాటికే రైతుభరోసా అందిస్తున్నాం. 2023లో సీఎస్ వంటి ఐఏఎస్ అధికారులకే 1న జీతాలు ఇవ్వలేని పరిస్థితి. కొన్నేళ్లుగా వాయిదాల పద్ధతిలో వస్తున్నాయని అధికారులు చెప్పారు. బడి పిల్లల తిండి బిల్లులు కూడా రూ.వేల కోట్ల బకాయిలు పెట్టారు. సర్పంచ్‌ల బిల్లులు రూ.వేలకోట్లు పెండింగ్ పెడితే.. వారు ఇప్పుడు ధర్నాలు చేశారు. బిల్లులు పెండింగ్ పెట్టింది కేసీఆర్.. ఆ బద్నాం మోసింది నేను. కేసీఆర్ చేసిన అప్పులతో దిల్లీలో కూడా పరువు పోయే పరిస్థితి వచ్చింది' అని రేవంత్ అన్నారు.

--------------------

# చర్లపల్లి చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి పనుల భూమిపూజ

● పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లోని చర్లపల్లి చెరువు పునరుద్ధరణ అభివృద్ధి పనుల భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది.తెలంగాణ కారాగార సంస్కరణ సేవల శాఖ, హైడ్రా,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక అభివృద్ధి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కారాగార శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయ ఈడీ స్టేట్ హెడ్ పీయూష్ మిట్టల్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, చర్లపల్లి చెరువు పునరుద్ధరణ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థలు సమన్వయంతో చేపడుతున్న ఈ కార్యక్రమం నగర అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కారాగార శాఖ, హైడ్రా, ఐ ఓ సి ఎల్ అధికారులు, స్థానిక నాయకులు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ఖానాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**మంథని నియోజకవర్గం, జూన్ 30, ప్రజావాణి:**ఖానాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు (ఎంజిఎన్ఆర్ ఇజిఎస్) నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణం రేగళ్ల సతీష్ ఇంటి వద్ద నుంచి ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తికావాలని ఆకాంక్షించారు.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీనుబాబు సహకారంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య తెలిపారు.

# కోనరావుపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం

● పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత..



**ప్రజావాణి వేములవాడ టౌన్ 30 జూన్ 2026:**కోనరావుపేట మండలంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి, ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మొదటి బహుమతిని గుండ హారిణికి, రెండవ బహుమతిని బుర్ర హర్షిణికి అందజేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్బసాని శంకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తీగల రవీందర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ముష్ణం అంజయ్య గౌడ్, బుర్ర బాలయ్య గౌడ్, ముష్ణం శ్రీనివాస్ గౌడ్, బుర్ర రాజేశం గౌడ్, దొంతర వేణి దేవయ్య గౌడ్, గుండ గంగయ్య గౌడ్, పాలకుర్తి రాజేశం గౌడ్, బుర్ర రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఘనంగా సుంకే రవిశంకర్ జన్మదిన వేడుకలు..



**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం జూన్30**కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ జన్మదిన వేడుకలు కొడిమ్యాల అంగడి బజార్ లో భారత రాష్ట్ర సమితి మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి లాంగ్ లివ్ రవిశంకర్ అన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి, కొడిమ్యాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో సుంకే రవిశంకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి, రానున్న రోజుల్లో సమున్నత స్థానంలో ఉండి మరింత ప్రజాసేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు కొత్తూరు స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి, సురుగు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి నాయకులు రాచకొండ చంద్రమోహన్, దోమకొండ నరసయ్య, పర్లపల్లి ప్రభుదాస్,బత్తిని సుమంత్ గౌడ్, పర్లపల్లి శ్రావణ్, నాగరాజు,మొగిలి నరసయ్య, గుమ్మడి సత్యం, ప్రాంఛీజ్, గుండు అఖిల్,తదితర నాయకులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 30:**నంగునూరు మండలం సిద్ధన్నపేటకు చెందిన గుండె పోటుతో మూల రాంరెడ్డి మృతి చెందారు. మూల రాంరెడ్డి తన అప్పులను తీర్చడానికి ఉన్న 20 గుంటల భూమి అమ్ముకున్నాడు. ఇతనికి ఒక మూగ కూతురు, భార్య కనకవ్వ ఉన్నారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీశ్ రావుకు తెలియజేయగా రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ డబ్బులను గ్రామ బీఆర్ఎస్ నాయకులతో పంపించారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి మల్లేశం, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూల లక్ష్మారెడ్డి, డాకూరి కోటేశ్వర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు డాకూరి శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి కిష్టయ్య, బీఆర్ఎస్ డాకూరి భాస్కర్ రెడ్డి, వంగర భూంరెడ్డి, కత్తుల మల్లారెడ్డి, కత్తుల (చంద్రం) లక్ష్మారెడ్డి, కత్తుల రాజి రెడ్డి, సిద్ధారెడ్డి వెంకటరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో రూ.5.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● సన్ వే ఓపస్, ప్రైడ్ పార్క్ కాలనీల్లో సీసీ రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణం






**అమీన్పూర్ ,జూన్ 30(ప్రజావాణి):**అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సన్ వే ఓపస్, ప్రైడ్ పార్క్ కాలనీల్లో రూ.5 కోట్ల 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ నిధులతో సీసీ రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తూ సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కులు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.అమీన్పూర్‌ను గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా, అనంతరం నగరపాలక సంస్థగా అభివృద్ధి చేసినట్లు గుర్తుచేసిన ఆయన, దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించామని తెలిపారు. అమీన్పూర్, బీరంగూడ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఇంజినీరింగ్ విభాగం డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ ఉపేందర్, కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, బిజిలి రాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, చౌటకురి మహిపాల్ రెడ్డి, సునీత, కాలనీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు సామాన్యుడి వజ్రాయుధం

■ సర్ ప్రక్రియ పారదర్శకంగా సాగేలా చూడాలి
■ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్
■ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )**భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ సాఫీగా సాగేలా చూడాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అన్నారు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో కలిసి మంగళవారం ఉమ్మడి కాప్రా డివిజన్ పరిధిలోని సాయి బాబా నగర్ బూత్ 34,35,36,37,38 లో విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో సర్ ప్రక్రియ తీరును పరిశీలించారు. కాలనీలలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) కలిసి సర్' ప్రక్రియ ఏ విధంగా జరుగుతోంది, నమోదు మార్పుల ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది అనే విషయాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిజమైన ప్రతి ఓటరుకు ఈ ప్రక్రియతో అన్యాయం జరుగకుండా చూడాలని ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలను) కలిసి, సాయి బాబా నగర్‌లో సర్వే ఏ విధంగా జరుగుతోందో అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఈ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు, బోగస్ ఓట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఈ ఎస్ ఐ ఆర్ సవరణ ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. ఓటర్ల సవరణ లేదా కొత్తగా నమోదు చేసుకునే ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సులభంగా అవగాహన కల్పించేలా మన బూత్ లెవల్ ఏజెంట్లు సహాయపడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ,రాజేందర్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, జిల్లా కార్యదర్శి ఆడెపు శ్రీను, జిల్లా కార్యదర్శి మారుళి, జగదీష్, రాకేష్ యాదవ్, ప్రదీప్, సిద్ధిఖీ, సత్యనారాయణ, శ్రీహరి, టిల్లు, రియాజ్, మల్లా రెడ్డి, నాగరాజు, మనోజ్, చోటు భయ్యారీఫ్, తదితరులు పాల్గొన్నారు

# బోడుప్పల్ సెటిలర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రజా సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ఫోరంబోడుప్పల్ లోని స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక వసతుల సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఈరోజు బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఫోరం ప్రతినిధులు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు వివిధ శాఖల అధికారులను కలిసి కింది ముఖ్యమైన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు సుద్ధకుంట లో జరుగుతున్న భూ ఆక్రమణ గురించి అ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం మేడిపల్లి ఎమ్ ఆర్ ఓ ఇరిగేషన్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శైలజ కి వినతి పత్రం అందజేశారు. డ్రైనేజీ సమస్య అనుశక్తి నగర్‌లో దీర్ఘకాలంగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ శైలజ ని కలిసి కోరారు. బస్సు రవాణా సౌకర్యం బోడుప్పల్ ప్రాంతం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రజలకు, ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా కొత్త బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ చేంగిచర్ల డిపో మేనేజర్,ఉప్పల్ డిపో మేనేజర్ వినతి పత్రాలు సమర్పించారు.అధికారులందరూ కూడా ఈ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఫోరమ్ ప్రతినిధులు స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి (చైర్మన్) కత్తి వెంకట్ రెడ్డి (ప్రెసిడెంట్) అమర్ లింగా రెడ్డి (జనరల్ సెక్రటరీ) బజ్జూరి శ్రీనివాస్ గుప్తా (ట్రెజరర్) సామల అంజయ్య వెంకట్ స్వామి చక్రవర్తి మధుసూదన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

● సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**బెజ్జంకి,జూన్ 30 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.12ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా, వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు అందించాలని కోరారు.1996 భవన నిర్మాణ కార్మికుల చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి, వారి నిర్ణయాల మేరకే బోర్డు నిధులను ఖర్చు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు కమిటీని నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు పథకాలను అప్పగించడం ద్వారా పేద నిర్మాణ కార్మికుల హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సహజ మరణ నష్టపరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ అమలు చేయాలని, 2009 నుంచి రెన్యూవల్ కాకుండా ఉన్న 13 లక్షలకు పైగా లేబర్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని, అలాగే భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు అందించాలని సీపీఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సంగా ఎల్లయ్య, భువనగిరి లింగం, భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు భువనగిరి పరుశురాములు, కనుకయ్య, పోచయ్య, లింగయ్య, మల్లయ్య, ఎల్లయ్య, మోహన్‌బాబు, మల్లేశం, రాజ్‌కుమార్, మధు, నర్సయ్య, తిరుపతి, రమేశ్, నరేశ్, శంకర్, చందు, రాజేశం, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బుధవారం చికెన్ భోజనం అందిస్తా -- విద్యార్థులకు సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ



**దేవరకొండ ప్రజావాణి జూన్ 30** గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు .అనంతరం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి బుధవారం తన సొంత నిధులతో విద్యార్థులకు చికెన్‌తో కూడిన ప్రత్యేక మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ ప్రకటించిన ఈ నిర్ణయంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం ఆయనను అభినందించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం మరియు విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపగా, స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

బుధవారం, జూలై 01, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# స్వర్ణగిరిలో అంగరంగ వైభవంగా జ్యేష్ఠాభిషేక మహోత్సవం...

- సుగంధ పరిమళ ద్రవ్యాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు.
- పలు రకాల పుష్ప మాలలతో శ్రీవారికి అలంకరణ.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30**యాదాద్రి భువనగిరి జిల్లా మానేపల్లి హిల్స్ పై భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రోజు జ్యేష్ఠ మాసం , జ్యేష్ఠా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు 108 పవిత్ర కలశాలతో జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించ బడింది.ఆగమోక్త విధానంలో వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులకు పసుపు , కుంకుమ , తేనె , పాలు , పెరుగు తదితర పవిత్ర ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ సుగంధ ద్రవ్యాలు , పవిత్ర తీర్థాలతో తిరు మంజనం చేసి , వివిధ రకాల సుగంధ పుష్పాలతో దివ్యంగా అలంకరించారు.తదనంతరం ప్రత్యేక అర్చనలు , నైవేద్యం , మంగళహారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించు కొని దివ్య అనుగ్రహాన్ని పొందారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలు , వేద ఘోషలు , భక్తుల గోవింద నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఆర్మూర్ ఎస్ఎస్కే సమాజ్ అధ్యక్షుడిగా గటడి ఆనంద్ ఎన్నిక

- భారీ మెజారిటీతో విజయం.. సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి



**ఆర్మూర్ టౌన్, జూన్ 30 (మన సమగ్ర ప్రజావాణి):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త గటడి ఆనంద్ శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ (ఎస్ఎస్కే) సమాజ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పట్టణంలోని చిన్నబజార్లో గల శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ ఆలయంలో జూన్ 28న నిర్వహించిన త్రైవార్షిక ఎన్నికల్లో ఆయన 631 ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థిపై 226 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. విజయం అనంతరం గటడి ఆనంద్ మాట్లాడుతూ, తన ఎన్నిక సమాజ సభ్యులందరి విజయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చిన గటడి ఆనంద్ ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యుడిగా న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పై గ్రామాలు, విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించి సామాజిక సేవకుడిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం పలు సంస్థలు, బ్యాంకులకు న్యాయ సలహాదారుగా సేవలందిస్తున్న ఆయన, ఇటీవల ఎన్పీడీసీఎల్ నిజామాబాద్ జిల్లా న్యాయ సలహాదారుగా కూడా నియమితులయ్యారు. న్యాయవాదిగా, సామాజిక సేవకుడిగా సంపాదించుకున్న ప్రజాదరణే ఈ ఎన్నికల్లో ఆయన విజయానికి దోహదపడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బస్వాపురం ఆర్ & ఆర్ నిధుల విడుదల చేయాలి...

- భువనగిరి నియోజవర్గ సమస్యలపై సిఎంకి ఎమ్మెల్యే కుంభం వినతి పత్రం





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30** బస్వాపురం ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పెండింగ్లో ఉన్న పరిహార నిధులను తక్షణమే విడుదల చేసి , నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించిన సిఎం త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే రంగారెడ్డి జిల్లా బండరావిరాల వద్ద ఉన్న డంపింగ్ యార్డు ప్రభావం పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామ శివారుపై పడుతున్నందున , ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరి రక్షణను దృష్టిలో ఉంచు కుని డంపింగ్ యార్డును అక్కడి నుంచి తొలగించేలా చర్యలు చేపట్టాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పాల్గొన్నారు

# అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలి

- ప్రతి పేద మహిళకు ఇస్తామని చెప్పిన ప్రకారం నెలకు 2500 రూపాయలు వెంటనే ఇవ్వాలి
- ఉస్తేల సృజన తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 30** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల్లో గెలవడానికి 6 ఆరు గ్యారంటీల్లో భాగంగా అధికారం లోకి రాగానే ప్రతి మహిళకు వంటింటి సామాను తెచ్చుకోవడానికి 2500 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చి గెలిచి మూడో సంవత్సరం అవుతున్నా నేటికీ అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ మహిళలను మోసం చేయడమేనని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు.ఈరోజు తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య గరిడేపల్లి మండల మహాసభ గానుగబండ గ్రామంలో షేక్ ఇమాంబి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గెలవడానికి మహిళలకు అనేక రకాల హామీలను ఇచ్చి ఎన్నికల అనంతరం మర్చిపోవడం పరిపాటిగా మారిందని ఆమె అన్నారు.మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి మాట్లాడుతూ,గ్యాస్ సిలిండర్ సబ్సిడీ 500 రూపాయలు ఇస్తున్నామని చెప్పటమే గాని,ఏ ఒక్కరి ఖాతాలో కూడా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పైసలు జమ కావడం లేదని ఆమె అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమైతే ఆ తర్వాత ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు. జిల్లా మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.మహాసభ ప్రారంభం లో మహిళా సమాఖ్య పతాకాన్నితెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య,రంగాపురం గ్రామ సర్పంచ్ కట్టాకళ్యాణి అశోక్, మహిళా సమాఖ్య నాయకురాలు కట్ట ఝాన్సీ,తాళ్ళ అనూష,కోట వెంకటమ్మ,షేక్ పీరాంబి,పోకల అనిత,గోధుముల హైమావతి, గోధుమల లక్ష్మమ్మ,రామనర్సమ్మ,పోకల జ్యోతి, ప స్రవంతి, పోకల రమణ, రెబ్బ మల్లేశ్వరి,అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు

# అనాధ పిల్లలని ఆదుకొని..సమాజ సేవలు చెయ్యండి...

- పోత్నక్ ప్రమోద్ కుమార్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రేస్ చిల్డ్రన్ హోమ్ టీచర్స్ కాలనీ లో 2026-2027 నూతన సంవత్సర సందర్భంగా నిర్వాహకులు జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు ఏడాదికి సరిపడా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , 8 వార్డు కౌన్సిలర్ షేక్ మదర్ పేష బబుల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కన్న పిల్లలని కన్నవారే చూసుకోవడం కష్టమైన ఈరోజుల్లో అనాధ పిల్లల్ని అక్కున చేర్చుకున్న గ్రేస్ చిల్డ్రన్ హోమ్ జాన్ ప్రసాద్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను. ఒక పూట అన్నం పెడితే ఆ ఒకరోజే గుర్తుంటాం..కానీ అనాధ పిల్లలని ఆదుకుంటే జీవితంలో వాళ్ళు జాన్ ప్రసాద్ను గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోతారు. మీతో పాటు మరి కొందరు సామాజిక వేత్తలు ముందుకు రావాలని అందుకు తన వంతు సహకారాన్ని అందిస్తామని ప్రమోద్ కుమార్ తెలిపారు. అలాగే పాస్టర్ రుపాస్ అనాధ పిల్లలకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సమాజంలో అనాధ పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని , ప్రభుత్వ పరంగా అనాధ పిల్లల్ని ఆదుకుంటామని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రూపస్ , పాలడుగు శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఓటు హక్కును ప్రతి పౌరుడు కాపాడుకోవాలి...

- టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడు కోవాలని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కార్య క్రమంలో ప్రజలు అప్రమత్తం గా ఉండి తమ ఓటరు వివరాలను పరిశీలించు కోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ఓటు హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగి పోకుండా అధికారులు పారదర్శకంగా వ్యవ హరించాలని , రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియను సజావుగా నిర్వ హించాలని కోరారు. ప్రతి గ్రామం , వార్డు , బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి , వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పని సరిగా పరిశీలించాలని బిఎల్ఎ , బిఎల్ఓ లకు పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేరు లేక పోయినా , వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి అర్హుడి ఓటు కీలకమని , అందరూ తమ ఓటు హక్కును పరి రక్షించుకోవాలని గుండు ముత్తయ్య గౌడ్ పునరుద్ఘాటించారు..

# మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు ) 15వ వార్డులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 30 (జోగిపేట)సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 15 వ వార్డులో ఎస్ ఐ ఆర్ బూత్ లెవల్ ఓటర్ లిస్ట్ ప్రక్రియ మొదలయ్యింది. బి ఎల్ ఓ స్వరూప ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి నెంబర్ ఆధారంగా ఓటు హక్కు కలిగి ఉన్న అలాగే చేర్పులు మార్పులు చనిపోయినవారి ఓటు డబల్ వచ్చిన వారి ఓటు 2002 ఓటరు లిస్ట్ ఆధారంగా తీసుకొని అందులో ఓటు హక్కు కలిగి ఉన్నవారికి లేని వారికీ కచ్చితంగా ఫాహమ్ నింపాల్సిన అవసరం ఉంది ప్రతి ఒక్కరూ కొత్త ఓటు వచ్చినవారు కొత్త గా ఫామ్ నింపాల్సిన అవసరం ఉంది ఈ కార్యక్రమం లో గౌరవ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి 15 వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ జీషన్ ఆత్మ కమిటి డైరెక్టర్ ఖాలేదు 15వ వార్డు బి ఏల్ ఏ మరియు బి ఏల్ ఓ స్వరూప గారు నాయకులు అడ్డు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

- భక్తి శ్రద్ధాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన రైతులు



**ప్రజావాణి జూన్ 30. పుల్కల్ మండల ప్రతినిధి**పుల్కల్ మండలంలో పలు గ్రామాలలో ఏరువాక పౌర్ణమిని రైతులు ఘనంగా జరుపుకున్నారు ఉదయం నుంచే రైతులు తమ కాడెద్లను స్నానాలు చేయించి పలు రకాల రంగులతో ముస్తాబు చేశారు మరి కొంతమంది రైతులు తమ వద్దనున్న ట్రాక్టర్లను రకరకాల వస్తువులతో ముస్తాబు చేశారు ఇట్టి కాడెద్ల బండ్లను. ట్రాక్టర్లను. తాజా భజంత్రీలతో నృత్యాలు చేస్తూ పలు రకాల టపాకాయలు కాలుస్తూ గ్రామంలోని పలు వీధులలో తిరుగుతూ గ్రామ పొలిమేరలో ఉన్న పోచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సంవత్సరం సమృద్ధిగా సకాలంలో వర్షాలు కురిసి తాము సాగు చేస్తున్న పలు రకాల పంటలు బాగా పండి ప్రతి రైతు చిరునవ్వుతో కళకళలాడాలని వారు అమ్మవారిని వేడుకున్నారు ఇప్పటికే రైతులు కొందరు తమ పంట చేలలో పలు రకాల పనుల్లో నిమగ్నమయ్యారన్నారు అతివృష్టి అనావృష్టి వల్ల గత సంవత్సరం రైతులు తీవ్ర నష్టపోయారు అన్నారు ఈ సంవత్సరం అలా కాకుండా సకాలంలో వర్షాలు కురిసి రైతే రాజు కావాలని వారు అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు

# 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి: మిద్దింటి కిషోర్



**మన ప్రజావాణి చౌడేపల్లి: జూన్ 30** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ పేర్కొన్నారు.మంగళవారం చౌడేపల్లి మండలంలోని పొదలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో కలిసి ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించి, నమోదు పనుల తీరును సమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా రూపకల్పన, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, వివరాలు సక్రమంగా నమోదు చేసేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకమని ఆయన అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎల్వో విజయకుమార్ రెడ్డి, బీఎల్ఏ బాబు, శ్రీనివాసులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించినపుడే అధికారులు మన్ననలు పొందుతారు

- పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో
- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ వి. అశోక్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా వనస్థలిపురంలోని జైత్రా బ్యాంక్వెట్స్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. అశోక్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, ప్రభుత్వ సేవలో ఆయన అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో,అభివృద్ధి పనుల అమలులో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ హాస్పిటల్ లో విజయవంతం గా ఓవరియన్ ట్యూమర్ తొలగింపు.

- 2.5 కేజీ ఓవేరియన్ ట్యూమర్ తొలగించిన అమ్మ హాస్పిటల్ వైద్య బృందం.





**సిరిసిల్ల /ప్రజావాణి** సిరిసిల్ల లోని అమ్మ హాస్పిటల్‌లో ఓ మహిళకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి, అండాశయంలో (ఓవరియన్ ) ఏర్పడిన 2.5 కేజీ ట్యూమర్ మాస్‌ను వైద్యులు తొలగించారు. ఆసుపత్రి వైద్య బృందం సమన్వయంతో జరిగిన ఈ శస్త్రచికిత్స విజయవంతమైందని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇటువంటి సమస్యలకు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతంగా చికిత్స అందించవచ్చని వైద్యులు సూచించారు.రోగికి విజయవంతమైన చికిత్స అందించిన వైద్య బృందాన్ని ఆస్పత్రి యాజమాన్యం అభినందించింది.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళకు రూ.25 వేల జరిమానా



**మంథని నియోజకవర్గం, జూన్ 30, ప్రజావాణి:** మంథని మండలంలోని మైదుపల్లి గ్రామానికి చెందిన గుండా లక్ష్మి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎక్సైజ్ శాఖ రూ.25 వేల జరిమానా విధించింది.ఎక్సైజ్ అధికారుల వివరాల ప్రకారం, గుండా లక్ష్మి గతంలో చట్టవిరుద్ధంగా నాటు సారాయి విక్రయించిన కేసులో 2025 జూలై 14న మంథని తహసీల్దార్ ఎదుట రూ.1 లక్ష పూచీకత్తుతో ఏడాది కాలానికి బైండోవర్ చేయబడింది. అయితే, బైండోవర్ అమల్లో ఉండగానే 2026 జూన్ 22న మరోసారి నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడటంతో ఆమెపై కేసు నమోదు చేశారు. దీంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మంగళవారం రూ.25 వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా మంథని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ, మండలంలో చట్టవిరుద్ధంగా నాటు సారాయి తయారీ, విక్రయం, రవాణా వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారాయికి సంబంధించిన సమాచారాన్ని 8712658820 నంబర్‌కు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ రాకేష్ కుమార్, ఎస్‌ఐ సాయికుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కీలక అభివృద్ధి పనులకు ఆమోదం





**మంథని నియోజకవర్గం, జూన్ 30, ప్రజావాణి:** మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన కమిషనర్ ఎన్. మనోహర్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని యూజీడీ చాంబర్ల మరమ్మతులు, వాటర్ ట్యాంకుల నిచ్చెనల పునరుద్ధరణ, తాత్కాలిక కూరగాయల మార్కెట్ వద్ద కల్వర్టు మరమ్మతులు, 9వ మరియు 13వ వార్డుల ట్రాన్స్‌ఫార్మర్ల స్థాన మార్పు, వివిధ వార్డుల్లో 13 విద్యుత్ స్తంభాల తరలింపు వంటి అభివృద్ధి అంశాలకు కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దూరవిద్య కేంద్రం ద్వారా అడ్మిషన్లు ప్రారంభం ..



**కోదాడ జూన్ 30,ప్రజావాణి :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్ ) నిర్వహిస్తున్న పదవ తరగతి మరియు ఇంటర్ దూర విద్యా విధానంలో అడ్మిషన్లు ప్రారంభమైనవి . చదువుకు వయసు తో పనిలేదు కుటుంబ పరిస్థితుల వల్ల చదువు మధ్యలో ఆగిపోయిందా ఇప్పుడు మీ పనులు చేసుకుంటూనే వీలున్న సమయంలో దూరవిద్య కేంద్రం ద్వారా పదో తరగతి మరియు ఇంటర్ పరీక్షలు రాసుకునే అవకాశం 29/08/2026 వరకు ఉన్నది కావున అప్పట్లో చదువుకునే ఉంటే బాగుండేది అని బాధపడే ప్రతి ఒక్కరికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అని దీన్ని సద్వినియోపరుచుకోవాలని జార డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఎస్ కె జహీర్ తెలిపారు మరిన్ని వివరాలకు అనంతగిరి రోడ్డు నందు గల తమ కార్యాలయంలో సంప్రదించగలరు 9848412323.

# హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉన్నట్టా లేనట్టా

- హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉన్నట్టాలేనట్టాఅనేదే చర్చనీయంగా మారింది
- మున్సిపల్ ఎలక్షన్ సర్పంచ్ ఎలక్షన్ తర్వాత కార్యకర్తలను పట్టించుకోవడం లేదు అంటున్న కార్యకర్తలు
- హుజురాబాద్ నియోజకవర్గం లో నాయకుల కార్యకర్తల మధ్య చర్చనీయంగా మారిన కాంగ్రెస్








**జమ్మికుంట జూన్ 30 (ప్రజావాణి)** హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉన్నట్టా?లేనట్టాఅనేదే చర్చనీయంగా మారిందికొంత మంది చెప్పుడు మాటల వలన నాయకులు కార్యకర్తలను పార్టీ సిద్ధాంతాల ను నమ్ముకున్న వ్యక్తులను దూరం చేసుకుంటున్నారు ఈ మధ్య కాలంలో ఇది చర్చ నీయంగా కనిపిస్తుందిమున్సిపల్ ఎలక్షన్ సర్పంచ్ ఎలక్షన్ తర్వాత కార్యకర్తలను పట్టించుకోవడం లేదు అంటున్న కార్యకర్తలుఈ మధ్య ఒక మీటింగ్ లోపార్టీలో ఉంటే ఉండచ్చు లేకపోతే వేరే పార్టీలకు వెళ్లొచ్చు అన్న మాట కూడా చర్చ నీయంగా మారింది ఈ విషయం లేటుగా బయటికి రావడంతో ఇటు నియోజక వర్గ ప్రజలు అటు కార్యకర్తలు తీవ్ర అసంతృప్తివ్యక్తంచేస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి సంబందించిన కార్యక్రమాలలో కానీ ముఖ్య మైనటువంటి కార్యక్రమాలలో గాని అసలు కార్యకర్తలు కనబడటం లేదుఎందుకు నాయకులు కార్యకర్తలు హాజరు కాకుండా ఇలా వాళ్ళ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారుఇకనైనా నాయకులు మారుతారాకార్యకర్తలను కలుపుకొని పోతారా వేచి చూడాల్సిందే అని ముందు ముందు కార్యకర్తల పరిస్థితి ఏంటివారిని నమ్ముకున్న కార్యకర్తల పరిస్థితి ఏంటి అని అన్నారు

# కళాజాతతో పల్స్ పోలియోపై అవగాహన



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 30:** తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాంజలి రాజేశ్ బృందం మంగళవారం నంగునూరు మండలం ఘణపురం గ్రామంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించింది. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్, సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకుడి ఆదేశాల మేరకు ఈ కళాజాత కార్యక్రమం నిర్వహించినట్లు కళాంజలి రాజేశ్ తెలిపారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో చుక్కల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. బడి బాట, ప్రజాపాలన అంశాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన వంటి సామాజిక అంశాలపై పాటలు, నాటికలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా చైతన్యం కల్పించారు. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కళాకారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి ఘనపురం సాయిలు హాజరై మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కళాజాత ద్వారా ప్రభుత్వ సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వీక్షించి కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాంజలి రాజేశ్ (టీమ్ లీడర్), దీకొండ భాస్కర్, ముదిగొండ నర్సింలు, పుల్లూరు యాదగిరి, వీరబత్తిని వెంకటేశ్(వి.వి.కన్న), మోతే బాబు, సడిమెల రాజమణి, బండ మంజుల, ఎల్లగారి శేఖర్, ఏర్పుల నర్సయ్య పాల్గొన్నారు.

# పేద గర్భిణీలకు విశ్వహిత సేవా ట్రస్ట్ ఉచిత ప్రసూతి సేవలు

- పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజా సింగ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 30** ఆర్థిక ఇబ్బందుల కారణంగా నాణ్యమైన వైద్య సేవలకు దూరమవుతున్న పేద గర్భిణీ మహిళలకు విశ్వహిత సేవా ట్రస్ట్ ఆశాకిరణంగా నిలుస్తోంది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ సహకారంతో పేద గర్భిణీలకు పూర్తిగా ఉచిత ప్రసూతి సేవలు అందించేందుకు ట్రస్ట్ ముందుకు వచ్చింది.ఈ సేవలకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే రాజా సింగ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రసూతి వైద్యం సామాన్య ప్రజలకు భారంగా మారిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ప్రజల కోసం ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ చేపట్టిన ఉచిత ప్రసూతి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సమాజ సేవే లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సదుపాయాలతో ఆర్థికంగా వెనుకబడిన గర్భిణీలకు పూర్తిగా ఉచిత ప్రసూతి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రసవంతో పాటు పుట్టిన శిశువుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.ఈ సేవలను వినియోగించుకోవాలనుకునే గర్భిణీలు మరిన్ని వివరాల కోసం 9492202108 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, విశ్వహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యాధునిక విధానంలో గంజాయి నిర్వీర్యం...

- పర్యావరణానికి హాని లేకుండా 735 కేజీల గంజాయి ధ్వంసం.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30** జి.ఆర్.పి సికింద్రాబాద్ జిల్లా స్పెషల్ డ్రైవ్ లో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు,సైకోట్రోఫిక్ పదార్థాలను పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 735 కేజీల గంజాయిని మంగళవారం రోజు ఐజిపి రైల్వేస్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో రోమా ఇండస్ట్రీస్ తుక్కపురం గ్రామంలో నిర్వీర్యం చేయడం జరిగింది. వీటి విలువ సుమారు 3.22 కోట్లు. రైల్వే పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం కోర్టు ఉత్తర్వుల మేరకు యాదాద్రి జిల్లా తుక్కాపుర్ గ్రామంలో గల రోమా ఇండస్ట్రీస్ నందు యాజమాన్యం , సిబ్బంది సహాయంతో ప్రభుత్వ సాక్షుల సమక్షంలో గంజాయిని బూడిద చేయడం జరిగిందని వెల్లడించారు. పర్యావరణ రక్షణ , ప్రజా ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అత్యాధునిక సాధనాలతో జాగ్రత్తలు తీసుకుని నిర్వీర్యం చేశాం. ధ్వంసం చేసిన గంజాయి విలువ 3 కోట్ల 22 లక్షలు ఉంటుందని పోలీస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ , గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోంది. డ్రగ్స్ రవాణా , వినియోగం నేరం. గంజాయి నివారణలో జిల్లా పోలీసు కృషి చేస్తోంది. డ్రగ్స్ అమ్మకం , రవాణా , విని యోగం పై సమాచారం ఉంటే డయల్ 100 , 112,1908కు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ , గంజాయి వినియోగించే వారిని , వ్యాపారం చేసే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని , తల్లి దండ్రులు పిల్లల అలవాట్ల ను గమనిస్తూ చెడు వ్యస నాలకు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే జిల్లా సికింద్రాబాద్ డ్రాగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గోనె సందీప్ కుమార్ ఐపిఎస్ , న్యూడల్ అధికారి డిఎస్పీ జావేద్ , సికింద్రాబాద్ , కాజీపేట డిఎస్ఆర్పిలు కే. శ్రీనివాస రావు పాల్గొన్నగా గోడ్చెయ్య ద్వారా విధ్వంసక ఆర్య కళాపాల ప్రక్రియ ప్రకారం ఫోటోలు వీడియోలు తీయబడినవి. ఆర్. ఎల్లప్ప హైదరాబాద్ , బి. ప్రవీణ్ కుమార్ , ఐఎస్.ఆర్.పి హైదరాబాద్ లైన్ ఏ. శ్రీనివాస్ , కాజీపేట లైన్ వి. నరేష్ , వరంగల్ లైన్ పి. సురేందర్ , ఖమ్మం లైన్ ఎం. శ్రీనివాస్ , కే. రమేష్ నాయుడు ఐపీఎస్ , ఐజిపి రైల్వే రోడ్డు భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా

- 'కమిషనర్ డౌన్ డౌన్'చైర్పర్సన్ డౌన్ డౌన్, అంటూ నినాదాలు



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్ 30:** వికారాబాద్ పట్టణంలో నెలకొన్న మున్సిపల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు,కమిషనర్ డౌన్ డౌన్'అంటూ నినాదాలు చేశారు.రోడ్లపై గుంతలు,డ్రైనేజీ సమస్యలు,తాగునీటి సరఫరాలో జాప్యం,చెత్త సేకరణ సరిగా లేకపోవడంపై నాయకులు మండిపడ్డారు. పట్టణంలో మున్సిపల్ పాలన పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని,అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు.సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఇంకా ఉధృతం చేస్తామని తెలిపారు.

మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ

# ప్రమాదపు అంచుల్లో- ఎన్ పి డి సి ఎల్ అధికారుల నిర్లక్ష్యం

- పంటపొలాల్లో వంగిన పోల్స్ వేలాడుతున్న వైర్లు
- రైతులు చెప్పిన వినిపించుకొని వైనం
- పొలాల్లో మనిషికి అందెఅంత ఎత్తులో కరెంట్ వర్లు
- వరి పొలం వేశారు...
- కోతలు అయిపోయాక అంటూ మాట దాటివేత

**వీర్నపల్లి జూన్ 30 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రం సమల్ల గడ్డ ఆర్ అండ్ బి రోడ్డు మూలమలుపు వద్ద 3 ఫెజ్ కరెంట్ సరపారా అయ్యే విద్యుత్ పొల్ వంగడంతో సపోట్ వైర్ కు బదులు తాడుకట్టి బండలకు చుట్టేశారు. వర్షాకాలం పొల్ చుట్టు ఉన్నామట్టి వర్షానికి కొట్టుకుపోగానే పొల్ విరుగుతుందని తద్వారా జరిగే ప్రమాదం ఊహించలేమాని ప్రజలు రైతులు అంటున్నారు. మండలంలో రైతుల పొలాల్లో భూమి పై మనిషి నిలబడితే అందెంతా దగ్గరలో లూజ్ వైర్లు ఉన్నా. అధికారులు పట్టించు కోవడం లేదని,వరి కోతల సమయంలో హార్వెస్టర్, దున్నే సమయంలో ట్రాక్టర్ కు తట్టుకునే స్థితిలో ఉన్నా, అధికారులకు ఎన్ని సార్లు మోరపెట్టుకున్న వినిపించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాలు జరిగితే తప్ప సిబ్బంది



అటుగా రారని రైతులు అన్నారు. అధికారులకు అనుకూలంగా ఉన్నా వారికీ తప్పా వేరే మరెవ్వరికి పనులు చేయరని, లూజ్ వైర్లు, విద్యుత్ పోల్సుకు సపోట్ వైర్లు లేని చోట మారమ్మత్తులు



చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## సిగాచీ దుర్ఘటన మృతులకు బీఆర్ఎస్ ఘన నివాళి.. బాధితులకు పూర్తి న్యాయం చేయాలని :ఆదర్శ్ రెడ్డి





**పటాన్‌చెరు, జూన్ 30(ప్రజావాణి):** పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర దుర్ఘటనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా, దుర్ఘటనలో మృతిచెందిన కార్మికులకు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పాశమైలారం బీపీఎల్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిగాచీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులతో కలిసి నిర్వహించాల్సిన సంస్మరణ సభకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి వారి తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి చేరాలుకు ఘన సన్మానం



**చెన్నారావుపేట జూన్ 30 ప్రజావాణి** చెన్నారావుపేట మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పంచాయతీ కార్యదర్శి తిప్పని చేరాలు-రమాదేవి దంపతులను మంగళవారం సర్పంచ్ భూక్య బుజ్జి ఆధ్వర్యంలో గ్రామస్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు. 35 ఏళ్ల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ చేరాలు అందించిన సేవలను ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్ కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, వెంకన్న, వీరన్న, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 30:** పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, అప్పర్ ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రీ-ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్టీల్ భోజన ప్లేట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ మధ్యాహ్న భోజనాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో తీసుకోవడానికి ఈ ప్లేట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమాజంలోని దాతలు విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని వారు పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం కోసం హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.



విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారి చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



హనుమంతు, అప్పర్ ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం సతీష్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దేవేందర్ రెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రాజ్‌కుమార్, కనుకయ్య, లక్ష్మణ్, సదయ్య, వంశీతో పాటు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ

- కార్యక్రమాన్ని పరిశీలించిన క్లస్టర్ ఇంచార్జి ఆరేల్లి కొమురయ్య గౌడ్.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 30** ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని నవాబుపేట,బేగంపేట, కల్వచర్ల,లొంకకేశరం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని రామగిరి మండల మాజీ ఎంపీపీ,క్లస్టర్ ఇంచార్జి ఆరెల్లి కొమురయ్య గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ,ఓటరు వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ వంటి కార్యక్రమాల అమలును ఆయన సమీక్షించారు. నవాబుపేట గ్రామంలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ కట్ట శ్రీరామ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన దరఖాస్తులను ప్రజలకు అందజేసి నింపించే కార్యక్రమం చేపట్టారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని,ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాల్లో ఉన్న తప్పులను సరిదిద్దుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు.నవాబుపేట, బేగంపేట పోలింగ్ స్టేషన్లు నెం. 32, 33, కల్వచర్ల పోలింగ్ స్టేషన్లు నెం. 35, 36, 37, 38, 39,అలాగే లొంకకేశరం పోలింగ్ స్టేషన్ నెం.40కు క్లస్టర్ ఇంచార్జిగా ఆరేల్లి కొమురయ్య గౌడ్ తన బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఇంటింటి సర్వే ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట గ్రామ సర్పంచ్ రొడ్డ మౌనిక సతీష్ కుమార్, ఉప్ప సర్పంచ్ అయిందల లావణ్య రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

**ప్రజావాణి శాయంపేట** మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమం, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో గట్లకానిపర్తి, మైలారం గ్రామాలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ శాయంపేట మండల ఇన్‌చార్జి, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మామిడి భాస్కర్ మాదిగ హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాదిగ జాతి అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ఉద్యమం చేశారని పేర్కొన్నారు.ఆ ఉద్యమ ఫలితంగానే వర్గీకరణ సాధనలో కీలక విజయాలు లభించాయని అన్నారు.వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను మాదిగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యలో ముందుండి ఉన్నత స్థానాలను చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.దళిత ప్రజలు పెద్ద సంఖ్యలో



పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని చాటాలని అన్నారు.గో టు విలేజ్ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు ఉద్యమ లక్ష్యాలను వివరించాలని సూచించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అరికిల్ల దేవయ్య పాల్గొన్నారు. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోగల రవి .సుమన్ ,సదానందం .ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మకంటి భద్రయ్య ఉపాధ్యక్షుడు బొమ్మకంటి కుమారస్వామి, మామిడిపల్లి సాంబయ్య,ఆనందం, పోచయ్య, గోపి, చంద్రమౌళి తో పాటు పలువురు మాదిగ కుల పెద్దలు సమావేశంలో పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన వికారాబాద్ ప్రధాన రహదారి

- ఎల్ఐసీ ముందు గుంతలమయం: ప్రజల ఆగ్రహం..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్ 30:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయం ముందు నుండి ధన్నారం మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన స్థితికి చేరింది.నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులకు నరకం చూపిస్తోంది.ప్రజల ఆవేదన,"పట్టణంలోనే రోడ్లు ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏంటో కళ్లకు కట్టినట్టు అర్థమవుతోంది"అని స్థానికులు వాపోతున్నారు.మున్సిపల్ పాలనను గాలికొదిలేశారని,అధికారం కొందరికి ప్యాషన్ అయిపోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."రాజకీయాల్లోకి వచ్చి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు"అని పాలకులపై దుమ్మెత్తిపోస్తున్నారు.'వికారాబాద్ అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కు పోయింది'అని మండిపడుతున్నారు.రోడ్డుపై భారీ గుంతలు,నీరు నిల్వ ఉండడంతో ద్విచక్ర వాహనదారులు,కార్ల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రూ.1.55 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శ్రీకారం

- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 30:** పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. పట్టణంలోని 12వ వార్డు సాగర్ రోడ్డులో యూఐడీఎఫ్ యు ఐ డీ ఎఫ్ నిధుల ద్వారా రూ. 1.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులకు ఇటీవల ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేయగా, మంగళవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య స్థానిక వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్,స్థానిక నాయకులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్



మల్లయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమం అనంతరం 12వ వార్డులోని మంచినీటి



బావిని, పారిశుద్ధ్య నిర్వహణ పనులను చైర్మన్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పాగల శ్రీకాంత్, మున్సిపల్ ఎంఏఈ సతీష్, నాయకులు దొడ్డుపల్లి శేఖర్, దేవనంది దేవరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, వైద్య సిబ్బంది డా.మమత, ఏఎన్ఎం నిర్మల, ఆశా వర్కర్ మమత, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రమదేవి కాలం నాటి బంగారం లభ్యం

● చెన్నారావుపేటలో పురావస్తు తవ్వకాలకు డిమాండ్




**చెన్నారావుపేట జూన్ 30 ప్రజావాణి** వరంగల్ జిల్లా చెన్నారావుపేటలోని కోపాకుల చెరువు పరిసర వ్యవసాయ భూముల్లో సాగు పనులు చేస్తుండగా కాకతీయుల కాలం నాటి పురాతన బంగారు ఆభరణాలు బయటపడటం కలకలం రేపింది. రాణి రుద్రమదేవి కాలంలో జరిగిన యుద్ధంలో పాడుబడిన కోపాకులపాడు గ్రామాన్నే నాటి రోజుల్లో చెరువుగా మార్చారని, శత్రువుల దాడికి భయపడి ఆలయ పూజారులు, ప్రముఖులు దాచిన నిధులే ఇప్పుడు బయటపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చెన్నారావుపేట నుండి కోపాకుల చెరువు వరకు ఒకే సరళరేఖలో వరుసగా ఉన్న చారిత్రక శివాలయాల దారిని, అలాగే పాకాల వాగుకు అనుసంధానమైన కాకతీయుల అద్భుత గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను పరిశీలిస్తే ఎన్నో చారిత్రక రహస్యాలు వెలుగులోకి వస్తాయని పరిశోధకుడు కార్తీక్ రెడ్డి తెలిపారు. కాలక్రమేణా ఎన్నో గుళ్ళు మాయమైపోతున్నందున, పురావస్తు శాఖ తక్షణమే స్పందించి ఈ ప్రాంతాన్ని రక్షిత ప్రాంతంగా ప్రకటించి సమగ్ర పరిశోధనలు, తవ్వకాలు జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చెన్నారావుపేట పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**చెన్నారావుపేట జూన్ 30 ప్రజావాణి** మండల కేంద్రంలో మంగళవారం పద్మశాలి కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులుగా పర్ష కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా కందగట్ల సాంబయ్య, కోశాధికారిగా అందె సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా ములుక ఐలయ్య, సహాయ కార్యదర్శిగా కందగట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చిలుకూరి సురేష్, సిద్ధ సుమన్, కుసుమ శ్రీనివాస్, గోరంట్ల మహేష్, ముఖ్య సలహాదారులుగా కుసుమ నరేందర్, వెంగళ రవీందర్, ములక సాంబయ్యలను నియమించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా నర్సంపేట మండల, పట్టణ పద్మశాలి సంఘాల ప్రతినిధులు నామాల సత్యనారాయణ, కూచన శ్రీనివాసరావు, ఈగ సత్యనారాయణ మరియు కుల బాంధవులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# విచారణ జరిపి న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



**బెజ్జంకి, జూన్ 30(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని సర్వే నంబర్ 653లో ఉన్న 2 ఎకరాల 27 గుంటల (తాళ్లగుడ్డం) భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపిస్తూ గౌడ్ సంఘం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గత 30 ఏళ్లుగా గౌడ్ కుటుంబాలు ఆ స్థలంలో తాటిచెట్లను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం ఆ భూమిని కాపాడి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ రిజిస్ట్రేషన్ జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుని గౌడ్ సంఘానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.

# పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పవిత్ర బాధ్యతల స్వీకరణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 30:**పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్‌వో) అధికారిగా డాక్టర్ పవిత్ర మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సిరిసిల్ల నుంచి బదిలీపై వచ్చిన డాక్టర్ పవిత్ర పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పవిత్ర మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశించిన ఆరోగ్య లక్ష్యాలను గతంలో విజయవంతంగా అమలు చేసిన అనుభవంతో, పెద్దపల్లి జిల్లాలో కూడా అధికారుల, సిబ్బంది సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకుని, వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన డీఎంహెచ్‌వో డాక్టర్ పవిత్రకు శుభాకాంక్షలు తెలిపారు.

# దళితులను చిన్నచూపు చూడొద్దు.. డిప్యూటీ తహసిల్దార్ పవన్



**చెన్నారావుపేట జూన్ 30 ప్రజావాణి :**గ్రామాల్లో దళితులను చిన్నచూపు చూడవద్దని, సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని చెన్నారావుపేట మండల నూతన డిప్యూటీ తహసిల్దార్ ఇంజమూరి పవన్ అన్నారు. మంగళవారం మండలం లోని జల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ యాట సుధాకర్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎవరైనా అంటరానితనానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సరోజ, వెంకటరాజు, ఏపీఓ అరుణ, గిర్దావర్ మమత, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో గెస్ట్ హౌస్‌లకు తిరుమల మోడల్ డీజన్...

● ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30**తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కోసం భూముల కేటాయింపుల విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఏ ప్రాతి పదికన స్థలాలు ఇచ్చినా సదరు భూమి యాజ మాన్యపు హక్కులు మాత్రం పూర్తిగా టెంపుల్ బోర్డు వద్దే ఉండాలని అధికారులకు తేల్చిచెప్పారు. యాదగిరి గుట్ట ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. యాదగిరి గుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కోసం మార్కెట్ రేట్ ప్రకారం భూమి కేటాయించాలని ఆదేశించారు. వివిధ మఠాలకు భూముల కేటాయింపు పైన ఒక విధానం రూపొందించాలని అన్నారు. కుల సంఘాలకు స్థలం కేటాయింపు పైన స్పష్టమైన నిబంధనలతో కూడిన విధానం తయారు చేయాలన్నారు.

వారంలో నివేదిక ఇవ్వండి..

గుట్టపైన గెస్ట్ హౌస్ల నిర్మాణం కోసం ముందుకు వచ్చిన వాళ్ల జాబితా రూపొందించాలని విడతల వారీగా గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. గెస్ట్ హౌస్ ల నిర్మాణం పైన తిరుమల మోడల్ ను అను సరించాలని , భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలన్నారు. యాదగిరిగుట్ట ఆలయం నిర్మాణం పైన ఇంజనీర్ల కమిటీ ఇచ్చిన నివేదిక పైన అధ్యయనం చేసి వారంలో నివేదిక ఇవ్వాలన్నారు. పబ్లిక్ ప్రైవేట్ విధానంలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షలో రాజ్య సభ సభ్యుడు వేం. నరేందర్ రెడ్డి , ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి , కుందూరు రఘువీర్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ , దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ , దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు , ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా , సీఎంఓ సెక్రటరీ మానిక్ రాజ్ , సీఎంఓ ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు , యాదాద్రి జిల్లా ఉన్నతాధికారులు , ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై సిఎంతో చర్చించిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.
● పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 30**హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాల పై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. అందులో ముఖ్యంగా గంధమల్ల , బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణ లో భూమి కోల్పోయిన రైతులకు త్వరలోనే నిధుల విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా వైటిడిఏ లో భూములు కోల్పోయిన వారికి కూడా న్యాయం చేస్తామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమైన అభివృద్ధి పనులను సిఎం దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేకంగా నిధులు ఇచ్చి,ఆలేరు నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన రహదారులు , తాగునీటి సదుపాయాలు,విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి , సాగునీటి వసతుల మెరుగుదలతో పాటు ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదు పాయాలను కల్పించే అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని , ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన చర్యలు తీసు కుంటామని , హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి భేటీ సానుకూల వాతా వరణంలో కొనసాగగా , ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి , ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

# ప్రజల గొంతు మూగపోయింది...పాట బ్రతకాలి

● జె ఏ సి జిల్లా కన్వీనర్ అడ్వకేట్ బిచ్చల తిరుమలరావు




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ ప్రజా కళాకారుడు అమరుడు సాయిచంద్ వర్ధంతి సభ అమరవీరుల స్తూపం వద్ద జరిగింది. ఈ వర్ధంతి సభ కు ప్రజా కళాకారుడు పాగి వెంకన్న అధ్యకత వహించారు. ముఖ్య అతిథిగా అడ్వకేట్ జె ఏ సీ జిల్లా కన్వీనర్ బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను సాయిగొంతుతో చైతన్యం చేశాడని. ఉద్యమానికి లక్షలాది మంది ప్రజలను పోరాట స్ఫూర్తిని నింపాడని చెప్పారు. మన ఇండియాలో కోస్తే బీసీ ఎస్సీ ఎస్టీ అనబడే బహుజన కులాల్లో ఉన్న ఆవేదన నుంచి తన కుటుంబాలు ఎవరైతే ఈ సమాజం కోసం నువ్వు నిండు సభలో సభను స్వీకరించిన నీ వైపు తిప్పుకున్నా సాయన్నా రాసిన పాటలు మేము కళాకారులం ప్రజా కళాకారులు కలయే మా జీవితం కలలకు మేమంకితం మా జీవన సూత్రంగా బ్రతుకుతం మేము మా కలలు జీవితాంతం బ్రతికుంటయని కలలు నమ్ముకున్న సాయన్నకు పాటతో కన్నీటి నివాళులర్పించినారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి ఖమ్మం జిల్లా సీనియర్ జర్నలిస్టు చిత్రా రవి బహుజన నాయకులు కత్తి నెహ్రూ పూలే ఐడియాలజీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ బహుజన నాయకులు కామేశ్వరరావు తెలంగాణ మరుదశ ఉద్యమకారులు తెలంగాణ శ్రీనివాస్ శేషు పాగా యోనా ఉద్యమ గాయకులు పమ్మి రవి బొమ్మెర ముత్యం వెంగళ సుధా కుమారి మేడ ముత్తయ్య ప్రజా కళాకారులు దాసరి రాము విడియాల లక్ష్మణ్ మిమిక్రీ భద్ర నకిరికంటి వెంకటేశ్వర్లు ప్రజా ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు ప్రజలందరూ పాల్గొని పాటతో కన్నీటి నివాళులు అర్పించినారు.

# యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి

● రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి
● అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్.



**మనప్రజవాణి, దమ్మపేట, జూన్ 30** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యూరియా యాప్ ను రద్దు చేయాలని ,కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం వారికి అన్ని అవకాశాలు కల్పించాలని, తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ,అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబులు మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్న రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు పరిపూర్తిగా లభించడం లేదన్నారు. అరకొరగా కురిసిన వర్షానికి విత్తిన విత్తనాలు మొలవక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితులవలన వర్షాలు ఆలస్యం వల్ల ఖరీఫ్ కూడా ఆలస్యంగా ప్రారంభమైందని అన్నారు రైతులు యూరియా యాప్ ద్వారా యూరియా డిఎపి కాంప్లెక్స్ ఎరువులు సకాలంలో అందటం లేదన్నారు. వీరి కి అవసరమైన మేరకు ఎరువులను పెట్టుబడికై బ్యాంకు రుణాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వం విత్తనాలు ఎరువులు యూరియా, డిఏపి తో పాటు కాంప్లెక్స్ ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం పెంచిన యూరియా డిఏపి కాంప్లెక్స్ ధరలను తగ్గించి సబ్సిడీలను కొనసాగించాలని కోరారు. రైతాంగానికి ఇచ్చినటువంటి హామీల ప్రకారంగా పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, పంట కొనుగోలు పరిమితులను విధిస్తే రైతులు నష్టపోతారన్నారు. అదే విధంగా ఖరీఫ్ రైతు భరోసా సకాలంలో ఇవ్వవలసిన ప్రభుత్వం నేటికీ విడుదల చేయలేదన్నారు ఒకే దఫాలో రైతు భరోసా చెల్లించాలని, గత బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వరి పంటలు అమ్మిన రైతాంగానికి వరి కొను గోలు చేసిన బిల్లులు మరియు,బోనస్ లన్నిటిని చెల్లించడం లేదన్నారు కొన్నిచోట్ల చెల్లింపులు జరిగిన జాప్యం జరుగుతున్నాయని బకాయిలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షుడు కుంజా కాంతారావు, మండల నాయకులు పూజల సంజీవరావు, భద్రం, సున్నం జగన్, శీలం రాంబాబు, గంగాధర నాగమణి,కుప్పాల నాగరాజు, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అంకిత భావం తో పని చేసిన అధికారుల సేవలు మరువలేనివి

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రభుత్వ విధులలో భాగంగా ప్రజలకు నేరుగా సేవలందించడం వారితో మంచిగా మాట్లాడుతూ కావలసిన సమాచారం, చేతనైన సహాయం అందిస్తే వారు చాలారోజుల వరకు మనల్ని గుర్తు చేసుకుంటారని అదే అసలైన సంపద అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అభిప్రాయపడ్డారు. హౌజింగ్ పిడి రమణ మూర్తి, కలెక్టర్ సిసి బాల భాస్కర్, హౌజింగ్ ఎఈ సుభాష్ రెడ్డి, కలెక్టరేట్ ఆఫీస్ సబార్డినేట్ జర్మియాజ్ ల పదవి విరమణ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో భాగంగా ప్రజలకు మనం చేయగలిగినంత మంచి చేయాలని అన్నారు. ఈ మధ్య కాలంలో ఇందిరమ్మ ఇళ్లు, 2 బిహెచ్ కె ఇళ్ల సంబంధించి 30, 40 వేల అప్లికేషన్స్ వరకు వచ్చాయని, అందులో పిడి ఎంతో ఓపికతో అర్హులైన అందరికి ఇళ్లు ఇప్పించేందుకు ఎంతగానో కృషి చేసారన్నారు. ప్రజల సొంత ఇంటి కల నేరవేర్చే దిశలో హౌజింగ్ పిడిది కీలక పాత్ర అన్నారు. ఆయన 40 ఏళ్ల సుదీర్ఘ సర్వీసు అందించారని పదవి విరమణ అనంతరం వారి కుటుంబానికి సమయాన్ని కేటాయిస్తూ వారి అభిరుచికి తగినట్లు తమ సమయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. బాల భాస్కర్ కలెక్టర్ కు అధికారులకు, కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండడమే కాకుండా, ఎంతో ఓపికగా కలెక్టరేట్ కు వచ్చే విజిటర్స్ తో మాట్లాడుతూ షెడ్యూల్స్ ఏర్పాటు చేస్తుంటారని కలెక్టర్ అన్నారు. ఇప్పటి వరకు 5,6 మంది సిసిలు నాతో పని చేసారని, అందులో భాస్కర్ చాలా బెస్ట్ అని కలెక్టర్ కొనియాడారు. పదవి విరమణ పొందిన వారిని కలెక్టర్ శాలువా, మెమెంటో తో సత్కరించారు. అంతకు ముందు అదనపుకలక్టర్, వివిధ శాఖల అధికారులు వారి సేవలను కొనియాడారు. అలాగే పదవి విరమణ పొందిన వారందరి జీవితం, ఆరోగ్యం ప్రశాంతతో సంతోషం, విజయాలతో నిండాలని కోరుకున్నారు.

# దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా భీమ్ శేఖర్




**సిద్దిపేట జూన్ 30,(ప్రజావాణి)**సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలంలోని రాజక్కపేట గ్రామానికి చెందిన భీమ్ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గజ్వేల్ లో నిర్వహించిన డిబిఎఫ్ 11వ జిల్లా మహాసభలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ శేఖర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం భీమ్ శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న డిబిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డిబిఎఫ్ ఆశయాలకు అనుగుణంగా దళిత, బహుజన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నాయకులు, కార్యకర్తలు భీమ్ శేఖర్‌కు అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో జిల్లా స్థాయిలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన రాయికల్ జడ్పీ విద్యార్థినులు





**రాయికల్: జూన్ 30(ప్రజావాణి) :**రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవులు మాట్లాడుతూ “ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విద్యార్థినులు నిరూపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి” అని ఆకాంక్షించారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, నాగరాజు, పద్మజ, తిరుమల, గంగాధర్, శివానందం, యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ అభినందించారు. వారి ఉన్నత విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినుల ఈ విజయం పాఠశాలలో ఆనందోత్సాహాలను నింపగా, తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# అనుమతుల్లేని వెంచర్‌పై చట్టరిత్య చర్యలు

● అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామన్న డి పి ఓ మల్లారెడ్డి -- చర్యలపై ఉత్కంఠ.





**కొండాపూర్ జూన్ 30(ప్రజావాణి):**కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులో అనుమతులు లేకుండా కొనసాగుతున్న వెంచర్ నిర్మాణాలపై జిల్లా పంచాయతీ యంత్రాంగం దృష్టి సారించింది. సర్వే నంబర్ 158 లోని 1ఎకరం 8 గుంటల భూమిలో గత జనవరి నుంచి సాగుతున్న వెంచర్ అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మల్లారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ఆరు నెలలుగా వెంచర్ నిర్మాణాలు నిరంతరాయంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు చర్యలు తీసుకోలేదని ప్రజావాణి ద్వారా పలుమార్లు ఫిర్యాదులు అందాయి. ఈ వ్యవహారంపై దినపత్రికల్లో వరుస కథనాలు వెలువడడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం రంగంలోకి దిగినట్లు సమాచారం. అయితే అధికారులు వెంచర్ వద్దకు చేరుకున్న సమయంలో ప్రధాన గేట్లు మూసి ఉండటంతో లోపలికి వెళ్లకుండా బయట నుంచే పరిశీలించి ఫొటోలు తీసి వెళ్లడం స్థానికుల్లో అనుమానాలకు తావిచ్చింది. పూర్తి స్థాయిలో వెంచర్‌లోకి ప్రవేశించి తనిఖీలు ఎందుకు నిర్వహించలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఒక ఇంటి అనుమతితో వెంచర్ అభివృద్ధి..?

గ్రామపంచాయతీ నుంచి కేవలం ఒక ఇంటి నిర్మాణానికి మాత్రమే అనుమతి పొంది, అదే ఆధారంగా వెంచర్‌కు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్లాట్ల విక్రయాలు సైతం కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

నిబంధనల ప్రకారం వెంచర్‌కు కనీసం 40 అడుగుల వెడల్పు గల ప్రధాన రహదారి ఉండాల్సి ఉండగా, గ్రామపంచాయతీ లేఅవుట్‌కు చెందిన కేవలం 20 అడుగుల రహదారినే అప్రోచ్ రోడ్డుగా ఉపయోగిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు: డీపీఓ

ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ, “అనుమతులు లేకుండా చేపట్టిన వెంచర్ నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా చేసిన అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక రూపొందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు” అని హెచ్చరించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

వెంచర్ పరిశీలన అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య కార్యక్రమాలను కూడా డీపీఓ పరిశీలించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రత, పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ తనిఖీల్లో డీఎల్పీఓ అనిత, ఎంపీఓ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి బలరాం తదితరులు పాల్గొన్నారు.

చర్యలుంటాయా..? నోటీసులేనా..?

దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ వెంచర్ వ్యవహారంపై ఎట్టకేలకు అధికార యంత్రాంగం స్పందించడం గమనార్హం. అయితే ఈ తనిఖీ కేవలం నోటీసులు, నివేదికలకే పరిమితమవుతుందా? లేక అక్రమ వెంచర్‌పై కఠిన చర్యలు తీసుకుంటారా? అన్న అంశం ప్రస్తుతం మల్కాపూర్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగాప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

● పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ దిలీప్ కౌన్సిలర్ పొనగంటి రాము








**జమ్మికుంట జూన్ 30 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోనిప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో వంద మొక్కలు నాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్) స్థానిక కౌన్సిలర్ పొనగంటి రాము,లు చైర్మన్ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంపత్ కుమార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని ఆయురారోగ్యాల మధ్య జరుపుకోవాలని జన్మదిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం సాత్విక్ పటేల్ నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమాన్ని కొనియాడారురానున్న రోజులలో మొక్కలు నాటుకుంటే ఆక్సిజన్ కూడా దొరికే పరిస్థితి లేదని ప్రజలందరూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనివారుకోరారుఅనంతరం పాఠశాల విద్యార్థులకు సీట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక కౌన్సిలర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఎక్కడ మూడు బడ్జెట్లు ముగిసినా ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి

● సీఎం రేవంత్ రెడ్డి నువ్వు ఇచ్చిన హామీలు ఎక్కడ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● హుజురాబాద్ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట జూన్ 30 (ప్రజావాణి)**హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా కల్పించిన కల్యాణలక్ష్మి గర్భిణీలకు అండగా నిలిచిన కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్, రైతులకు రైతుబంధు వంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తుంటేకాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం చెక్కులతో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల ను తుంగలో తొక్కడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిం దనివిమర్శించారువ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారుయూరియా పంపిణీలో యాప్ పేరుతో అమలు చేస్తున్న విధానాలు రైతులకు మరిన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారుఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు ఇలాంటి పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం ఎంత కీలకమో స్పష్టంగాకనిపిస్తోందన్నారుకాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లు ప్రాజెక్టులు నింపితే కరువు పరిస్థితులు తలెత్తేవి కాదని పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ దూరదృష్టి విలువ ఇలాంటి క్లిష్ట పరిస్థితు ల్లోనే ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా రైతులకు మూడు విడతల రైతుబంధు ఇవ్వలేకపోయిందని విమర్శించారు ఎన్నికల సమయంలో గొప్పగా ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసంచేసిందని మండిపడ్డారు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరోసారి అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలి.



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 30**అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో యూరియా యాప్ ను రద్దు చేయాలని, విత్తనాలు, ఎరువులు రైతాంగానికి సకాలంలో అందించాలని గరిడేపల్లి తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి యూరియా యాప్ వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ఈ యాప్ ను తీసుకవచ్చి ప్రభుత్వం రైతులను కష్టాలోకి నెట్టారని తెలియజేశారు. రైతులందరూ చదువుకున్న వారు కాదని, అందరికీ స్మార్ట్ ఫోన్లు అందుబాటులో లేవని, ఉన్న వాటిని కూడా ఆపరేటింగ్ చేయటం సరిగ్గా తెలియనటువంటి స్థితిలో రైతాంగం ఉన్నదన్నారు. ఇలా అనేక రకాల కారణాల మూలంగా రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. అందుకే యాప్ ను ఎత్తివేసి యూరియా ను సరఫరా చేయాలని, అట్లాగే రైతాంగానికి విత్తనాలు ఎరువులను సకాలంలో అందించాలని రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తగిన చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ నాయకులు దూద్యా, చనగాని పెద్ద సాంబయ్య, కారింగుల సైదులు, చింతమళ్ళ అంజయ్య, వి నరసింహారావు, సిహెచ్ పర్వతాలు, లక్ష్మయ్య, గండు నాగేష్, జీలకర్ర ముత్తయ్య,నర్సయ్య, నెమ్మది బిక్షం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన

● మాజీ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





**మేడిపల్లి జూన్ 30( మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడుగా ప్రభాకర్ చారి,ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి,కోశాధికారి నిరంజన్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం,ఉపాధ్యక్షుడు సరస్వతి,భాస్కర్,ఆర్గనై జింగ్ సెక్రటరీ చిరంజీవి,భానుప్రకాష్,ప్రదీప్,మహిళ అధ్యక్షురాలు లక్ష్మి,సల హాదారులు కళావతి,రాజేశ్వరి లలితా,భారతి గౌరవ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,సునీల్,హరిందర్ యాదవ్,యాదగిరిలను కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అసోసియేషన్ సభ్యులను 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుండి పెంట డ్యాం మెయింటెనెన్స్ సర్కిల్ సూపర్ ఇన్నెంట్ దాసరి మల్లికార్జునరావు పదవి విరమణ



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 30 (ప్రజావాణి )** శ్రీశైలం ప్రాజెక్టు సుండి పెంట కాలనీలో డ్యామ్ మెయింటెనెన్స్ సూపర్డెంట్ దాసరి మల్లికార్జున ఈరోజు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిపించారు ఆఫీసులో ఉన్న అధికారులు సిబ్బంది చాలు వాళ్ళతో అతని సత్కరించి విందు భోజనం తో అందరిని సంతోషపరిచారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులుఎం నాగరాజు జనార్ధన్ మిద్దె రవికుమార్ కాశయ్య సుధాకర్ వలి వకీలు మైలా శీను కండక్టర్ పిల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





**మన ప్రజావాణి, మందమర్రి:- జూన్ 30:**మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం పట్టణ మున్సిపల్ పరిధిలోని చత్లపూర్ గ్రామంలో గల డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, ఇతర అధికారులతో కలిసి సందర్శించి, డంపింగ్ యార్డ్, ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు తడి, పొడి చెత్తను ఇంటింటి నుండి తప్పనిసరిగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, వ్యర్థాల నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల అకౌంట్స్ విభాగంలో పొంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యాలయ భద్రత, నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యాలయ ఆవరణలో మీ-సేవ కేంద్రాన్ని సందర్శించి సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ సేవలు నిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వసంత్, పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ, రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కి అరుదైన గౌరవం

- సంతోషం వ్యక్తం చేసిన జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షుడు రాకశీ సంతోష్



**మన ప్రజావాణి, మందమర్రి:- జూన్ 30** తెలంగాణ మట్టి బిడ్డ, తెలంగాణ ఉద్యమంలో తన పాటతో ప్రజలను చైతన్య పరచినటువంటి మిట్టపల్లి సురేందర్ కి మాభూమి పురస్కార్ అవార్డు రావడం చాలా సంతోషమని మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్, తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాన్ల మధుకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర సాహిత్య సాంస్కృతిక రంగాలకు ఆయన చేసిన సేవను గుర్తించి మాభూమి పురస్కారానికి ఎంపిక చేసిన నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ భాష సాంస్కృతి జానపద సాహిత్యాన్ని తన పాటలతో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మిట్టపల్లి పాత్ర ఎంత ఉందని కొనియాడారు. 2024 సంవత్సరానికి గాను ఈ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి మిట్టపల్లి మిత్రమండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి అర్జున్, అడ్డగూరి లక్ష్మణ్ కొండపర్తి సదానందం, వేల్పుల రమేష్, గిరి,ఉడుత సాగర్, స్టాలిన్ ,విజయ్ లు పాల్గొన్నారు.

# బొక్కలగుట్ట హత్య కేసులో నిందితుడి అరెస్టు

- పాత కక్షలే హత్యకు కారణం
- మందమర్రి సిఐ పర్సా రమేష్



**మన ప్రజావాణి మందమర్రి రూరల్:- జూన్ 30**మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో ఆదివారం జరిగిన వ్యక్తి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి మృతుడి భార్య గజ్జి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, బొక్కలగుట్ట గ్రామానికి చెందిన గజ్జి వెంకటేష్ అలియాస్ స్వామి (40) హత్యకు గురయ్యాడు. కేసును తీవ్రంగా పరిగణించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు ఆదేశాల మేరకు మందమర్రి సీఐ పర్సా రమేష్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, పోలీసు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించారు. దర్యాప్తులో భాగంగా జూన్ 29 సాయంత్రం శ్రీరామ్ కాలనీ కమాన్ సమీపంలోని కుర్మపల్లి ఫ్లైఓవర్ వద్ద నిందితుడు ఓడ్డేపల్లి రాజ్ కుమార్ (28)ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు గతంలో మృతుని మేనకోడలితో తన వివాహాన్ని తన ఇష్టానికి వ్యతిరేకంగా జరిపించాడనే కారణంతో అతనిపై కక్ష పెంచుకున్నాడని, అదేవిధంగా ఇటీవల మొబైల్ ఫోన్ ధ్వంసం కావడం అంశంపై మృతుడి కుటుంబంతో వివాదం ఏర్పడినట్లు తెలిపినట్లు వెల్లడించారు.ఈ వివాదం జూన్ 28న మరింత తీవ్రరూపం దాల్చగా, రాత్రి సమయంలో బొక్కలగుట్ట గ్రామంలోని చిప్పరి శ్రీనివాస్ ఇంటి సమీపంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో నిందితుడు అక్కడ ఉన్న సిమెంట్ రాయితో వెంకటేష్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేష్ ను స్థానికులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని పోలీసులు వివరించారు. ఈ కేసులో నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించామన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. వ్యక్తిగత వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించకుండా ప్రజలు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని పోలీసులు సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ పర్సా రమేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ వారి సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# బీజేపీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా ఎన్నికైన బచ్చు శివకుమార్‌కు ఘన సన్మానం

- భారతీయ జనతా పార్టీసీనియర్ నాయకులు

**జమ్మికుంట జూన్ 30( ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బచ్చు శివకుమార్ (శివన్న) ఇటీవల భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా బచ్చు శివకుమార్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారుపార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం క్రమశిక్షణ సేవా దృక్పథాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించిందని నాయకులు పేర్కొన్నారుబీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో హిందూ దేవాలయాల పరిరక్షణధార్మిక కార్యక్రమాల అభివృద్ధి పార్టీ బలోపేతానికి బచ్చు శివకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎండోమెంట్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఆయన అనుభవం పార్టీకి మరింత ఉపయోగపడుతుందని,



జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి, భక్తుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారుఈ సందర్భంగా మాట్లాడిన బచ్చు శివకుమార్ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ఎండోమెంట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషిచేస్తానని పేర్కొన్నారు దేవాలయాల పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారంభక్తుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారుఅనంతరం నాయకులు మాట్లాడుతూబచ్చు శివకుమార్ నియామకం జమ్మికుంట పట్టణానికే గర్వకారణమని ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుపార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా ధార్మిక సామాజిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ టంగుటూరి రాజ్‌కుమార్.సంపెల్లి సంపత్‌రావు పొనగంటి రవికుమార్ పీజేఆర్.కొండ్ల నగేష్ కడెం సతీష్ యాంసాని సమ్మయ్య సిరియాల విజయ్‌కుమార్ శ్రీనివాస్ మల్లికార్జున్ తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని బచ్చు శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారుపార్టీ బలోపేతం ధార్మిక సేవే లక్ష్యంఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బచ్చు శివకుమార్ పార్టీ ఆశయాల సాధనతో పాటు దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తారని నాయకులు ఆకాంక్షించారుఈ నియామకం పట్ల జమ్మికుంట పట్టణ బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రభుత్వం కోడిగుడ్లు సరఫరా చేసే వరకు విద్యార్థులకు అందించడం సాధ్యం కాదు

- మధ్యాహ్న భోజన కార్మికుల హెచ్చరిక

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 30:**ప్రభుత్వం కోడిగుడ్లను నేరుగా సరఫరా చేసే వరకు విద్యార్థులకు కోడిగుడ్లు అందించడం సాధ్యం కాదని, అలాగే ఆగస్టు 15లోపు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచకపోతే ఆ రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ హెచ్చరించింది.ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ, జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న కార్మికులు గత 24 సంవత్సరాలుగా శ్రమ, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఒక్క కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ.6 మాత్రమే చెల్లిస్తుండగా, మార్కెట్‌లో ధర రూ.7 నుంచి రూ.8 వరకు ఉందని తెలిపారు. అయినప్పటికీ ప్రతి విద్యార్థికి వారానికి మూడు కోడిగుడ్లు తప్పనిసరిగా అందించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నేరుగా కోడిగుడ్లు సరఫరా చేస్తున్నట్లే, పాఠశాలలకు కూడా టెండర్ల ద్వారా కోడిగుడ్ల సరఫరా చేపట్టాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.అలాగే మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన గ్యాస్‌ను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించాలని కోరారు.



సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న రాగి జావా తయారీకి ప్రభుత్వం విద్యార్థికి కేవలం 25 పైసలు మాత్రమే కేటాయిస్తోందని, వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు రూ.25 మాత్రమే రావడం వల్ల గ్యాస్ ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి ఏడాది మధ్యాహ్న భోజన కార్మికులపై పనిభారం పెరుగుతున్నప్పటికీ, వేతనాలు మాత్రం పెంచడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం అల్పాహార పథకాన్ని ప్రారంభించి అదనపు పారితోషికం ఇస్తామని ప్రకటించగా, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అల్పాహారం, రాగి జావా, పాలు అందిస్తామని ప్రకటించినప్పటికీ చాలా తక్కువ పాఠశాలలకే పరిమితమైందన్నారు.దీంతో గ్రామాల్లో ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులు "అల్పాహారం ఎక్కడ? రాగి జావా ఎక్కడ? పాలు ఎక్కడ?" అని ప్రశ్నిస్తున్నారని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా



నిర్వహిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంలో కూడా అనేక లోపాలు ఉన్నాయని, ఆ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.ప్రధాన డిమాండ్లు మధ్యాహ్న భోజన నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి నెలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి.గ్యాస్, కోడిగుడ్లు, ఉప్పు, పప్పులు, కూరగాయలు తదితర అన్ని నిత్యావసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలి. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు "కుక్ కమ్ హెల్పర్"గా విద్యాశాఖ గుర్తింపు కార్డులు జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తిపిరిశెట్టి లావణ్య, నాయకులు లంక విజయ, పాఠకుల కళావతి, నేటి రాధమ్మ, ఎండీ జుబేదా, పిడుగు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మావో, మార్క్స భావాలు కలిగిన నారాయణ మాస్టర్ ..

- ఉపాధ్య వృద్ధి తో పాటు సమాజ సేవ కోసం నిత్యం కృషి చేసిన నారాయణ టీచర్
- గిరిజన విద్యార్దులు అబివృద్ధి కోసము నిత్యము పోరాటము చేసిన మాస్టర్
- శ్రీకాకుళ నక్సల్బరీ గిరిజన ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన మాస్టారు.
- రెండో సత్యము మాస్టర్ గా పేరు తెచ్చుకున్న నారాయణ టీచర్
- నారాయణ రావుమాస్టర్ పదవీ విరమణ సభలో వక్తలు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రజలు కోసము నిత్యము పోరాటము చేస్తు మావో మార్క్సిస్టు భావాలను ఆధారంగా చేసుకుని గిరిజనులకు విద్యను అందించడం లో తనవంతు కృషిని పూర్తిస్థాయిలో కృషి చేశారని వక్తలు కొనియాడారు. మందస మండలం కిల్లోయి ఆశ్రమ పాఠశాలలో సవర నారాయణ మాస్టారు పదవీ విరమణ కార్యమము జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్య గిరిజన కుటుంబములో పుట్టి ఉపాధ్యాయ వృత్తిలో జీవితాన్ని ప్రారంభించారు. నారాయణ మాస్టర్ గిరిజనలకి విద్యను అందించేందుకు ఎంతో కృషి చేశారనీ రాష్ట్ర గిరిజన





ఉపాధ్యాయ సంఘం నేత అని గుర్తు చేశారు.
బడుగు బలహీన వర్గాలకు మాస్టర్ సేవలు మరువ లేనివి..





రైతు కూలీ సంఘ రాష్ట్ర నేత కోనేరు రమేష్..
గిరిజన బడుగు వర్గాల సంబంధించి ఎనలేని సేవలు అందించిన మాస్టర్ నారాయణ రావని రమేష్ గుర్తు చేశారు. శ్రీకాకుళం నక్సల్ బరి పోరాటంలో కీలక పాత్ర పోషించిన నారాయణ మాస్టర్ అని గుర్తు చెసారు. సన్మాన సభ కార్యక్రమంలో గిరిజన సంఘము సంబంధించి నాయకులు సవర నరసింహామూర్తి, జగన్నాథం మాస్టారు, పాల్గొని కార్యక్రమంలో చిన్నారుల నృత్యం అందరినీ అలరించింది.

# హోంగార్డుల పై వేధింపులు ఆపాలి అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేయాలి డీజీపీకి విజ్ఞప్తి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట జూన్ 30 ( ప్రజావాణి):**రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు సేవలందిస్తున్న హోంగార్డులను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని హోంగార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం చేయాలని కోరారురాష్ట్రంలో సుమారు 16 వేల మంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 1,100 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు స్వల్ప వేతనంతో కుటుంబాలను పోషిస్తున్న హోంగార్డులను వందల కిలోమీటర్ల దూరాలకు బదిలీ చేయడం వల్ల వారు తీవ్ర ఆర్థిక కుటుంబ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅన్నారుహుజూరాబాద్ వేములవాడ మంథని సిరిసిల్ల తదితర ప్రాంతాల మధ్య హోంగార్డులను తరచూ బదిలీ చేయడం వల్ల వారి జీవనం భారంగా మారిందన్నారు. నెలకు సుమారు రూ.30 వేల వేతనం పొందే హోంగార్డులు ప్రతిరోజూ దూరప్రాంతాలకు ప్రయాణించడం సాధ్యంకాదని పేర్కొన్నారుమానవీయ కోణంలో ఆలోచించి ఈ బదిలీలను వెంటనే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారుగతంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో హోంగార్డుల నుంచి అక్రమ వసూళ్లు జరిగినట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారుఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారుప్రస్తుతం కొంతమంది హోంగార్డులను ప్రతిపక్ష నాయకులను కలిశారనే పేరుతో బెదిరించడం వారి వివరాలు సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయనివిమర్శించారుహోంగార్డులను వీలైనంత వరకు వారి సొంత జిల్లాల్లో లేదా కొత్త జిల్లా పరిధిలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేసి హోంగార్డులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డీజీపీని కోరారు



# ఖమ్మం విద్యుత్ శాఖ ఆఫీసు ప్రాంగణంలో విగ్రహాల పునః ప్రతిష్ఠ

- గాంధీ అంబేద్కర్ లలో మంచిని గ్రహించాలి
- వరంగల్ డైరెక్టర్ వంగూరి మోహనరావు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం విద్యుత్ సర్కిల్ ఆఫీసు ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల చెడిపోయిన కారణంగా వాటి స్థానములు కొత్తవి ప్రతిష్టాపన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమానికి డిపార్ట్మెంట్లో ఉన్న ఇంజనీర్లు , యూనియన్లు , ఇంజనీరింగ్ అసోసియేషన్లు , వెల్ఫేర్ అసోసియేషన్ లు అందరూ కాంట్రిబ్యూషన్ ద్వారా నూతన విగ్రహాలను ప్రతిష్టించారు . సూపరింటెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాస చారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది .ఖమ్మం జిల్లాలో వినియోగదారులకు అవసరమయ్యే విధంగా ప్రణాళికలు కొత్త విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మించి మారుతున్న పరిస్థితులకు , వాతావరణాలకు అనుగుణంగా ఎంతో ఎన్నో మార్పులకు , ప్రభుత్వ , అధికారుల , విద్యుత్ శాఖ అధికారులు , సిబ్బందితో ముందుకు వెళుతున్నట్టు తెలియజేసినారు . డైరెక్టర్ (ప్రాజెక్ట్ ) వంగూరి మోహన్ అంబేద్కర్ , గాంధీ విగ్రహాలను ఆవిష్కరించి పూల మాల తో నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో ఉన్న లోపాలు మెరుగుపరచుకొని ప్రమాదాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని కచ్చితంగా భద్రత నియమాలను పాటించాలని కోరారు . సమావేశంలో అందరి చేత ప్రమాదాల నివారణకు , సంస్థ రక్షణకు ప్రతిజ్ఞ చేయించినారు . ఈ కార్యక్రమంలో యూనియన్ ఇంజనీర్లు బాబురావు , నాగేశ్వరరావు , బద్రుపవార్ , రాములు , రామారావు , శ్రీనివాసరావు , టి.వెంకటేశ్వర్లు , సివిల్ వెంకటేశ్వర్లు రమేష్ కుమార్ , అకౌంట్ అధికారి శ్రీధర్ , పి ఓ తిరుపతి వీరితో పాటు యూనియన్ లీడర్లు 1104 శేషగిరిరావు , 327 సత్యనారాయణ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం యు శ్రీనివాసరావు , సిఐటియు . ఎం ప్రసాద్ , తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ వై వి ఆనంద్ కుమార్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్ కుమార్ , తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు నాగమల్లేశ్వరరావు , తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ విక్రమ్ , తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ బివిఎస్ మూర్తి , విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జి కృపాకర్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సిహెచ్ నాగార్జున , తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ కిరణ్ చక్రవర్తి , తెలంగాణ స్టేట్ ఎస్టీ విద్యుత్తు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోక్యా నాయక్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఓసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జి నరేష్ కుమార్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జయశంకర్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఖాదర్ బాబా , తెలంగాణ ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బి వీరభద్రం తదితరులు హాజరై ప్రసంగించారు.

# బాలాజీ స్వీట్ హౌస్‌లో బల్లి కలకలం..!

- స్నాక్స్ మిక్చర్‌లో చనిపోయిన బల్లి..
- వినియోగదారుడు చందు ఆగ్రహం.
- బాలజి స్వీట్ హౌస్ లో ప్రాణాలకు లేని విలువ పాలకు ఉందా..?
- వినియోగదారుల ప్రాణాలు పోయినా పర్లేదు వ్యాపారమే ముఖ్యం..
- ఆహార భద్రత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్.







**సిరిసిల్ల /ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో విక్రయించిన స్నాక్స్ మిక్చర్‌లో చనిపోయిన బల్లి కనిపించడం కలకలం రేపింది. మిక్చర్ కొనుగోలు చేసిన వినియోగదారుడు చందు ప్యాకెట్ తెరిచి చూడగా అందులో చనిపోయిన బల్లి ఉండటాన్ని గుర్తించి షాప్ యాజమాన్యాన్ని ప్రశ్నించాడు.అయితే, తన ఫిర్యాదుపై సరైన వివరణ ఇవ్వకుండా యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని చందు ఆరోపించాడు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల ప్రాణాలు పోయినా పర్లేదు వ్యాపారమే ముఖ్యమంటూ తీరుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపణిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఆహార భద్రత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిర్లక్ష్యం వహించిన బాలాజీ స్వీట్ హౌస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారుడు చందుతో పాటు స్థానికులు కోరుతున్నారు.

# అడవికి రక్షకులు తమకు తామే దిక్కులేని అభాగ్యులు

- ఆత్మకూరు మార్కాపురం శ్రీశైలంలో ప్రొటెక్షన్ వాచర్ల ఆవేదన ఎండ వాననక అడవి కాస్తున్న కన్నీళ్లే మిగిలాయి




**శ్రీశైలం ప్రాజెక్టు జూన్30(ప్రజావాణి)**ఆత్మకూరు, నంద్యాల, మార్కాపురం,పరిధిలో గల పచ్చని అడవిని కంటికి రెప్పలా కాపాడే అటవీ సైనికులు' మనకు కనిపిస్తారు. కానీ, ఆ అడవిని నిరంతరం కాపాడే ఆయువుపట్టుగా నిలిచిన 'ప్రొటెక్షన్ వాచర్ల' కన్నీటి గాథలు మాత్రం ఎవరికీ వినిపించడం లేదు. నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ డివిజన్‌లో పనిచేస్తున్న వందలాది మంది ప్రొటెక్షన్ వాచర్లు నేడు అక్షరాలా 'అరణ్య రోదన' చేస్తున్నారు. అడవికి వీరు రక్షకులు కావచ్చు, కానీ వీరిని రక్షించేవారు ఎవరూ లేక నిత్యం చావు బతుకుల మధ్య జీవనం సాగిస్తున్నారు.

అడవిని కాచే చేతులు. ఆకలి కేకలు

వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ కలప రవాణా నిరోధం, అడవిలో మంటలను ఆర్పడం వంటి ప్రాణాలకు తెగించి చేసే పనుల్లో వీరు ముందుంటారు. అడవిలో జరిగే ప్రతి అడుగు వీరి కనుసన్నల్లోనే జరుగుతుంది. కానీ, వీరి సేవలకు ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు మాత్రం అస్సలు సరిపోవడం లేదు. పెరుగుతున్న ధరలకు, వీరి వేతనాలకు పొంతన లేకపోవడంతో, పూట గడవడం గగనంగా మారింది. కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్న వాచర్లు వేలల్లో ఉన్నారు.

అధికారుల వేధింపుల 'అరణ్యవాసం'

వేతనాల సమస్య ఒక ఎత్తైతే, పై అధికారుల నుండి ఎదురవుతున్న వేధింపులు మరో ఎత్తు.

నిరంతర నిఘా:?24 గంటల విధులకు అలవాటు పడిన వీరికి, చిన్నపాటి పొరపాట్లు జరిగినా సరే, తీవ్రమైన జరిమానాలు లేదా విధుల నుండి తొలగిస్తామనే బెదిరింపులు ఎదురవుతున్నాయి. అమానవీయ పని ఒత్తిడి సౌకర్యాలు లేని చోట, కనీసం త్రాగే నీరు , ఉండే చోటు లేని దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వర్తించాల్సి రావడం వీరికి శాపంగా మారింది.

గౌరవం లేని పని:క్షేత్రస్థాయిలో పనిచేసే వీరిని కనీస గౌరవం ఇవ్వకుండా, చిన్నచూపు చూడటం అధికారుల ధోరణిలో ఒక భాగమైందని వాచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాల నీడలో విధులు

ఆత్మకూరు మార్కాపురం అటవీ ప్రాంతం వన్యప్రాణులకు నిలయం. ఎలుగుబంట్లు, చిరుతపులుల సంచారం ఉండే ప్రాంతాల్లో ఎటువంటి రక్షణ పరికరాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు లేకుండా వీరు విధుల్లో ఉంటున్నారు. ప్రమాదం జరిగితే ఆదుకునే నాథుడు లేని పరిస్థితి. అటవీ సంపదను కాపాడటానికి ప్రాణాలు ఇచ్చేందుకు వెనకాడని వీరికి, కనీసం కష్ట కాలంలో అండగా నిలిచే భరోసా కూడా లేకపోవడం వ్యవస్థలోని లోపాన్ని ఎత్తిచూపుతోంది.

ప్రభుత్వానికి విజ్ఞప్తి మారని స్థితి

అటవీశాఖలో వీరు లేనిదే పరిపాలన సాగదు. కాబట్టి, ప్రభుత్వం తక్షణమే స్పందించి:

వేతనాల పెంపు: ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి, సకాలంలో అందించాలి.

వృత్తి భద్రత పని భద్రతను జాబ్ సెక్యూరిటీ కల్పించి, అధికారుల వేధింపుల నుండి వీరిని రక్షించాలి.

కనీస సదుపాయాలు: అడవిలో పనిచేసే వారికి అవసరమైన రక్షణ పరికరాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

అడవిని కాపాడే మనసున్న మనుషులు వీరు. వీరిని అణచివేస్తే, అడవిని కాపాడే నాథులే కరువవుతారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఆత్మకూరు శ్రీశైలం మార్కాపురం,ప్రొటెక్షన్ వాచర్ల సమస్యలను పరిష్కరించాలి. లేదంటే, అడవి కన్నీరు తుడిచే వారు కూడా కరువయ్యే రోజులు ఎంతో దూరంలో లేవు అని ఆయా అటవీ శాఖ పరిధిలోప్రొటెక్షన్ వాచర్స్ ఆయా శాఖ పరిధిలో పనిచేస్తున్న అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మరియు ప్రభుత్వానికి విన్న ప ఆవేదన వ్యక్తం పరిచారు

# సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి



**మన ప్రజావాణి, మందమర్రి:- జూన్ 30** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీల గల ఎంఎన్ఆర్ గార్డెన్లో జూలై 1న నిర్వహించు సింగరేణి పరిరక్షణ సదస్సుకు సింగరేణి కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ లు కోరారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ పరిరక్షణ సదస్సుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు మాజీ శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ టిబిజికేఎస్ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి కి చెందిన సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత ఆర్ సీఓ లతో హాస్టళ్ల నిర్వహణ, మౌళిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్,డార్మెటరీ, ఫర్నిచర్, వంటశాల, డైనింగ్ హాల్, భద్రతా ఏర్పాట్లు తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భవనాల స్థితిని పరిశీలించి, మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.

వసతి గృహాలను అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి లోపాలను వెంటనే గుర్తించి, నివేదిక సమర్పించాలని, తదనుగుణంగా ఆయా సంక్షేమ అధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థకు జీరో విద్యుత్ బిల్లు వచ్చేలా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కిచెన్, టాయిలెట్ వ్యర్థాలు, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా ఇంకుడుగుంతల నిర్మాణాలు చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పాఠశాలల పరిస్థితులను మెరుగ్గా తీర్చిదిద్దినట్లు, వసతిగృహాల మరమ్మతులకు నిధుల మంజూరికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రతి సంక్షేమ శాఖ లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున అధ్వాన్న స్థితిలో ఉన్న వసతి గృహాన్ని ఎంపికచేసి, పూర్తి స్థాయిలో తీర్చిదిద్దే విధంగా చర్యలకు నిధుల గురించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వర్షాకాలం కావున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డోర్లు, కిటికీలు వైర్ మెష్ ఏర్పాట్లు, టాయిలెట్లమరమ్మత్తులు, నీటి నిల్వ లేకుండా చర్యలు వెంటనే చేయాలన్నారు. ఆహారం విషయంలో జిల్లాలో ఎక్కడ ఫుడ్ పాయిజన్ సమస్య ఉత్పన్నం కావడానికి వీలులేదని, ఎక్కడైనా సంఘటన జరిగితే కఠినచర్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు దగ్గరలోని వసతి గృహాలను మ్యాపింగ్ చేయాలన్నారు. వసతి గృహాల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత గ్రీవెన్స్ లలో అడ్మిషన్లు, బదిలీల కొరకు వచ్చిన దరఖాస్తులకు మిగులు సీట్లలో అవకాశం కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా బిసి, సాంఘీక సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, ఆయా శాఖల ఆర్ సీఓ లు, విద్యుత్ శాఖ ఏవో కె. శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత వేగంగా లయన్స్ క్లబ్ సేవలు



**మన ప్రజావాణి, మందమర్రి:- జూన్ 30** పట్టణంలోని ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలను వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తామని మందమర్రి లయన్స్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని శ్రీకృష్ణ గార్డెన్స్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ మందమర్రి 2026-27 సంవత్సరమునకు నూతన కార్యవర్గాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో క్లబ్ నూతన అధ్యక్షునిగా పెండ్యాల గౌతమ్ చారి, కార్యదర్శిగా ఎండి జాకీర్ , కోశాధికారిగా బుర్ర ఆంజనేయులు లను ఎంపిక చేశారు. నూతన కమిటీ వారికి రిక్కల నారాయణరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, దేశ, రాష్ట్రస్థాయిలో లయన్స్ క్లబ్ సేవలు కు విశేష గుర్తింపు కలదని తెలిపారు. లక్షల మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి కంటి వెలుగును ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ కే దక్కిందన్నారు. అదేవిధంగా వివిధ సేవా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా క్లబ్ నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ సోత్కు సుదర్శన్ రావు, ప్రోగ్రాం కో చైర్మన్ పోలు శ్రీనివాస్, అరసవెల్లి శ్రీనివాస్, కొక్కుల మధు, తౌటం శ్రీనివాస్, కొట్ల అనిత, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- సాయి కృష్ణ బ్లాంకెట్ హాల్లోఫరూక్ నగర్ మండల బీఎల్‌ఏలు, ముఖ్య కార్యకర్తల సమావేశం



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 30:**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని సాయి కృష్ణ బ్లాంకెట్ హాల్లో బీఎల్‌ఏలు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని, అసలైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీఎల్‌ఏలపై పూర్తి బాధ్యత ఉందని, ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఫరూక్‌నగర్ మండల సర్ కార్యక్రమ ఇన్‌చార్జిలు బాదేపల్లి సిద్ధార్థ, కరుణాకర్, జితేందర్ పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాయక్, సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, మండల సంఘం అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, నెహ్రూ నాయక్ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 61 మంది బీఎల్‌ఏలు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై సర్ ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలని సంకల్పించారు..

# గిరిజన హక్కుల సాధనకు ఎల్‌హెచ్‌పీఎస్ నిరంతర పోరాటం

- రేపు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ




**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 30:**గిరిజన హక్కుల పరిరక్షణ, అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 1న ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమితి జెండాను ఆవిష్కరించనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమానికి గిరిజన సోదరులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమితి నాయకుల వివరాల ప్రకారం, 1997 జూలై 1న గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా బెల్లయ్య నాయక్ నాయకత్వంలో, మాజీ అధ్యక్షులు మిట్టు నాయక్, వి.దాస్‌రాం నాయక్ తదితరుల సహకారంతో లంబాడి హక్కుల పోరాట సమితి ఏర్పాటైంది. ఆర్థిక ఇబ్బందులు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూనే గిరిజన హక్కుల సాధన కోసం నాయకులు గ్రామాలు, తండాల్లో విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. వారి కృషి ఫలితంగా తండాల స్వపరిపాలనకు మార్గం సుగమమైందని, ప్రస్తుతం వేలాది మంది గిరిజనులు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా సేవలందిస్తున్నారని తెలిపారు. "మా తండాలో మా రాజ్యం" అనే నినాదాన్ని సాకారం చేయడంలో ఎల్‌హెచ్‌పీఎస్ కీలక పాత్ర పోషించిందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబాల్ నాయక్ నాయకత్వంలో సమితి కొత్త లక్ష్యాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. లంబాడీల మాతృభాష అయిన గోర్‌బోలీకి రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో స్థానం కల్పించాలని, దేశవ్యాప్తంగా ఉన్న బంజారా సమాజానికి ఒకే విధమైన గిరిజన హోదా కల్పించాలని సమితి డిమాండ్ చేస్తోందన్నారు.గిరిజన హక్కుల పరిరక్షణ, భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి రావాలని సమితి నాయకుడు అయోధ్య శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జూలై 1న జరిగే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వ్యాపారిని హత్య చేసి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఇద్దరు నిందితుల అరెస్ట్

- సంచలనం సృష్టించిన వ్యాపారి హత్య కేసును పోలీసులు



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 30:**షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన వ్యాపారి హత్య కేసును పోలీసులు ఛేదించారు. వ్యాపారవేత్త మహ్మద్ హాజీని హత్య చేసి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు షాద్‌నగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఎసిపి) లక్ష్మీనారాయణ వెల్లడించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ సీతారాం తదితరులతో కలిసి ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన మహ్మద్ హాజీ (35) ఈ నెల 22న అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బిజినపల్లికి చెందిన పానుగంటి అరవింద్ జీ (36), వీరకారి శివాజీ (35)లను అనుమానితులుగా గుర్తించారు. భూవ్యాపార లావాదేవీలు, ఆర్థిక విభేదాల నేపథ్యంలో ఇద్దరు నిందితులు మహ్మద్ హాజీని కారులో తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం మృతదేహాన్ని షాద్‌నగర్ సమీపంలోని ట్రూ ల్యాండ్‌మార్క్--9ఈఎక్స్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలోని ఖాళీ స్థలంలో పూడ్చిపెట్టినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. నిందితుల సూచనల మేరకు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఉపయోగించిన కారు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జూన్ 29న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను షాద్ నగర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ అభినందించినట్టు ఎసిపి లక్ష్మీనారాయణ తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు..

# ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు సవరణ ప్రక్రియ కీలకం

- మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్
- మున్సిపాలిటీ ఇన్‌చార్జి, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరు



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 30:**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఉన్న 245, 246 పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపాలిటీ ఇన్‌చార్జి, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారుల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు స్వయంగా అందజేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఓటరు జాబితా పరిశుద్ధతను కాపాడడం ద్వారా ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, కిషోర్ యాదవ్, అగ్గనూర్ రవితేజ, సురేష్, పరమేశ్వర్, బీఎల్‌వోలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

- డిబిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుంది .
- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**సిద్దిపేట్ జూన్ 30 (ప్రజావాణి)** భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాజ్యాంగా న్నీ రక్షించుకునేందుకు ఐక్యమత్యంతో ఉద్యమించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) సిద్దిపేట జిల్లా 11వ మహాసభ మంగళవారం నాడు గజ్వేల్ లో జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు సమీకరించు పోరాడు అనే సూత్రాన్ని దళిత బహుజన ఫ్రంట్ ఆచరిస్తూ దళితుల ఆత్మగౌరం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. నా చైర్మన్ పదవి అయిపోయిన తర్వాత డిబిఎఫ్ లో చేరి ఆత్మగౌరవ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతానని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ దళితులకు అన్యాయం జరిగిన అక్కడ డిబిఎఫ్ అండగా ఉంటూ బాధితుల పక్షాన న్యాయం కోసం ఉద్యమిస్తుంది అన్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ప్రతి ఒక్కరూ ప్రశ్నించే అలవాటును పెంపొందించుకొని బానిసత్వం నుండి విముక్తి కావాలని కోరారు. సమాజ మార్పు కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దళితుల రక్షణ కోసం పోరాటం చేయాలని కోరారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నేటికీ సమాజంలో కులం పేరుతో పరుహత్యలు జరుగుతున్నప్పటికీ రక్షించే వాడే బ క్షకులుగా పోలీసులు మారుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. సమాజ మార్పు కోసం ఐక్య పోరాటాలు చేసి హక్కులను కాపాడుకోవాలన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కూలీల హక్కులను హరించే వీ బి గ్రామ్ చట్టాన్ని అమలు చేయడాన్నీ నిరసించాలని కోరారు. యువత ఉన్నత విద్య చదవాలని, మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు దేవి రవీందర్, మాదాసు శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, బీఎస్పీ నాయకులు స్వామి జర్నలిస్ట్ పుట్ట రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వామి, మామిడాల సర్పంచ్ పోచయ్య, వివిధ సంఘాల నాయకులు జాఫర్ భాయ్, బండారు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏ గొండ స్వామి భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు.

డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా బ్యాగరి వేణు

డిబిఎఫ్ సిద్దిపేట జిల్లా 11 మహాసభలలో డిబిఎఫ్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బ్యాగరి వేణు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పోతరాజు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భీమ్ శేఖర్, కార్యదర్శిగా సతీష్ కుమార్ సభ్యులుగా ఏలూరు నరసయ్య ,సింగాటం చంద్రం,తి గుల్ యాదగిరి, నరసమ్మ, చందరాజు, కిరణ్, రవి, శ్రీను, నరసింహులు జిల్లా సలహా దరులుగా మామిడాల సర్పంచ్ పోచయ్య, జర్నలిస్ట్ పుట్టరాజు లను ఎన్నుకున్నారు.

# యూరియా యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా యూరియా సరఫరా...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 18832.34 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోగా, పాత నిల్వలను కలుపుకొని 24903.7 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 6071.13 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం అయినట్లు కలెక్టర్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం లోని నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా రైతుల మొబైల్ ఫోన్ లో పరిశీలన చేసి యాప్ వల్ల సమకూరే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, యూరియ లభ్యత పై రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని, ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. జిల్లాతో పాటు మీ మండలంలో ఉన్న స్టాక్ వివరాలు కూడా యాప్ లో తెలుస్తాయని తెలిపారు. అదేవిధంగా యూరియా కు ప్రత్యామ్నాయ గా నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. ప్రయోగాత్మ కంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు సూచించారు. రైతులను నానో యూరియా కొనాలని డీలర్లు, బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు పంటల అవసరంమేరకు మాత్రమే మోతాదుకు మించకుండా ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించే విధంగా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, చింతకాని మండల తహసీల్దార్ కిలారి బాబ్జీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష






**మన ప్రజావాణి, మందమర్రి:- జూన్ 30** సింగరేణి అధికారుల సంఘం ఇచ్చిన నిరసన కార్యక్రమం పిలుపు మేరకు ఏరియా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు సైతం కొనసాగింది. మంగళవారం రిలే నిరాహార దీక్షలో అధికారులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్ రమేష్ మాట్లాడుతూ, సింగరేణి అధికారుల ప్రధానమైన డిమాండ్లైన రెండు సంవత్సరాల పిఆర్పీ చెల్లింపులో జాప్యం ,పే అప్గ్రేషన్,ఫ్రీ ఎలక్ట్రిసిటీ, ఫీ రియింబర్స్మెంట్ ,అధికారుల పదోన్నతులు, బదిలీ లో పారదర్శకత తోపాటు సింగరేణికి రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాల్సిందిగా కోరారు.సింగరేణి అధికారులు సింగరేణిని తమ సొంత సంస్థగా భావించి, సమయాభావం లేకుండా సింగరేణి అభివృద్ధికి తోడ్పడే అధికారులకు నేడు నిరసనలకు చేసే విధంగా పరిస్థితులు రావడం చాలా బాధాకరమని తెలియజేశారు. గత నెల రోజుల నుంచి ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతున్న యాజమాన్యంలో గాని, ప్రభుత్వంలో గాని ఎలాంటి చలనం లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఇంకా ముందుకు ఇలానే కొనసాగితే సింగరేణి మనుగడకే ప్రమాదకరమని తెలిపారు. వెంటనే యాజమాన్యం, ప్రభుత్వం తమ డిమాండ్ల పై సరియైన నిర్ణయం తీసుకొని ,పిఆర్పీ వెంటనే చెల్లించేలా పే అప్గ్రేడియేషన్ వెంటనే అమలుపరిచేలా చూడాలని కోరారు. అదేవిధంగా డిమాండ్ల పరిష్కారంలో జాప్యం జరిగినచో ఈ నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని , సమ్మె కు సైతం వెనుకాడే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి బసవరాజు, ఉపాధ్యక్షుడు వర్ధన్, డాక్టర్ మధు, జాయింట్ కార్యదర్శి రవి, కోశాధికారి సరిత, నాయకులు ఎం సంతోష్, శ్యామ్ ,రాజ్ కుమార్, మహబూబ్ ఖాన్, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

అధికారుల నిరసన కార్యక్రమానికి ఏఐటీయూసీ మద్దతు

సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో అధికారులు పీఆర్పీ చెల్లింపు, ఇతర సమస్యలపై నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తన సంఘీభావం తెలిపింది. ఏరియా జిఎం కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మంగళవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఏరియా యూనియన్ నాయకులు సందర్శించి, అధికారుల దీక్షలకు సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యంతో అధికారుల సమస్యలు, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా,యాజమాన్యం, ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కోలిండియాలో అధికారులకు పిఆర్పీ అమలు చేసిన సింగరేణిలో అమలు చేయకుండా ప్రభుత్వంతో ముడి పెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. తక్షణమే అధికారుల సమస్యలు, కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల పైన నాలుగు జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాథుని సుదర్శన్, సివి రమణ,నాగేశ్వరరావు,గోపతి సత్యనారాయణలు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలిని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది

రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి నెం.392 ప్రకారం పాలకమండలి చైర్మన్‌గా ఎం. సత్యనారాయణ రెడ్డిని నియమించింది. మొత్తం 18 మంది సభ్యులతో బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పాలకమండలిలో ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖతో పాటు పలువురు సభ్యులకు చోటు కల్పించింది. నామినేటెడ్ సభ్యుల పదవీకాలం రెండేళ్లు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగనుంది. యాదాద్రి క్షేత్ర అభివృద్ధి, ఆలయ పరిపాలన, భక్తులకు మరింత మెరుగైన సేవల లక్ష్యంతో ఈ పాలకమండలిని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

యాదాద్రి దేవస్థానం పాలకమండలి ఏర్పాటు
జి.ఓ.ఆర్.టి నెం.392 విడుదల చేసిన ప్రభుత్వం
చైర్మన్‌గా ఎం. సత్యనారాయణ రెడ్డి నియామకం
మొత్తం 18 మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు
ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామికి సభ్యత్వం
కొణిదెల సురేఖతో పాటు పలువురికి అవకాశం
ఫౌండర్ ట్రస్టీకి బోర్డులో సభ్యత్వం
సీఎస్, ఎండోమెంట్స్ కమిషనర్ సహా ఎక్స్-అఫిషియో సభ్యులు
జిల్లా కలెక్టర్, ఈవోలకు బోర్డులో స్థానం
నామినేటెడ్ సభ్యుల పదవీకాలం రెండేళ్లు
చైర్మన్, సభ్యులకు ప్రమాణ స్వీకారం నిర్వహించనున్న ఈవో
యాదాద్రి ఆలయ అభివృద్ధి, పరిపాలనపై ప్రత్యేక దృష్టి
భక్తులకు మెరుగైన సేవల లక్ష్యంతో పాలకమండలి ఏర్పాటు
ప్రభుత్వ ఉత్తర్వులతో అధికారికంగా బోర్డు అమల్లోకి రానుంది.







GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (Endowments.I) Department – Yadagirigutta Devasthanam (YTD) – Constitution of Board for Yadagirigutta Devasthanam under Section 96 of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2025 – Orders – Issued.

REVENUE (ENDOWMENTS.I) DEPARTMENT

G.O.Rt.No.392 — Dated30.6.2026
Read the following

ORDER:

In exercise of the powers conferred under Section 96 (1) of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2025 (Act No.11 of 2025), Government hereby constitute the Board for Yadagirigutta Devasthanam with the following Chairman and Members:

| | | |
|---|---|---|
| 1) | Sri.M.Satyanarayana Reddy | Chairman |
| 2) | Sri.Vinod Venkataswamy, MLA | Member |
| 3) | Smt. Konidela Surekha | Member |
| 4) | Smt.Chilappagari Vijayarajam | Member |
| 5) | Sri.Vijayender Tulla | Member |
| 6) | Smt. Pochaboina Eshwaramma Yadav | Member |
| 7) | Sri.Gundu Mallaiah | Member |
| 8) | Smt.Swathi Kantamani | Member |
| 9) | Sri.M.Raghavendar Rao | Member |
| 10) | Dr.Lakshminarayana Naik | Member |
| 11) | The Founder Trustee | Member |
| 12) | Chief Secretary to Government, Government of Telangana | Ex-officio Member |
| 13) | Principal Secretary to Government, Revenue (Endowments) Department, Government of Telangana. | Ex-officio Member |
| 14) | Commissioner, Endowments Department, Telangana, Hyderabad. | Ex-officio Member |
| 15) | The District Collector, Yadadri Bhuvanagiri District | Ex-officio Member |
| 16) | Vice Chairman, Yadagirigutta Temple Development Authority (YTDA) | Ex-officio Member |
| 17) | Executive Officer,Yadagirigutta Devasthanam | Ex-officio Member |
| 18) | The Sthanacharya or Senior most Pradhana Archaka | Ex-officio Member |

2. The term of the Board, other than Ex-officio Members and Founder Trustee, shall be for a period of two (02) years from the date of appointment or until further orders, whichever is earlier.

3. The Executive Officer, Sri Lakshmi Narasimha Swamy Devasthanam, Yadagirigutta shall take necessary steps to administer the oath of office and secrecy to the Chairman and other nominated members of the Board.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SMT.SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Chairman & Members of the Board (through the Commissioner, Endowments Department, Telangana, Hyderabad.
The Executive officer, Yadagirigutta Devasthanam.
The Collector & District Magistrate, Yadadri Bhuvanagiri District.
Copy to:
The OSD to Hon'ble Minister for Environment & Forests, Endowments, Telangana.
The PS to CS / PS to Prl. Secys. to CM / PS to Prl. Secy. GA(Poll)D / PS to Prl. Secy(Endts).

//FORWARDED::BY ORDER//

# బాలాజీ స్వీట్ హౌస్‌లో బల్లి కలకలం..!






- స్నాక్స్ మిక్చర్‌లో చనిపోయిన బల్లి..
- వినియోగదారుడు చందు ఆగ్రహం.
- బాలజి స్వీట్ హౌస్ లో ప్రాణాలకు లేని విలువ పాలకు ఉందా..?
- వినియోగదారుల ప్రాణాలు

**పోయినా పర్లేదు వ్యాపారమే ముఖ్యం..**

- **ఆహార భద్రత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**సిరిసిల్ల /ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో విక్రయించిన స్నాక్స్ మిక్చర్‌లో చనిపోయిన బల్లి కనిపించడం కలకలం రేపింది. మిక్చర్ కొనుగోలు చేసిన వినియోగదారుడు చందు ప్యాకెట్ తెరిచి చూడగా అందులో చనిపోయిన బల్లి ఉండటాన్ని గుర్తించి షాప్ యాజమాన్యాన్ని ప్రశ్నించాడు. అయితే, తన ఫిర్యాదుపై సరైన వివరణ ఇవ్వకుండా యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని చందు ఆరోపించాడు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల ప్రాణాలు పోయినా పర్లేదు వ్యాపారమే ముఖ్యమంటూ తీరుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపణిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఆహార భద్రత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిర్లక్ష్యం వహించిన బాలాజీ స్వీట్ హౌస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారుడు చందుతో పాటు స్థానికులు కోరుతున్నారు.



## తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం జన్మదిన వేడుకలు ఘనంగా





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర జర్నలిస్టులు, సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆబేద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి నరేష్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి బాగయ్య, ఉపాధ్యక్షులు బుచ్చయ్య, కోశాధికారి నాగరాజు, ఆర్గనైజర్ సెక్రటరీ సుకుమార్ తదితరులు పాల్గొని వెంకటేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి జీవితంలో ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సుందిల్లలో ఘనంగా పుట్ట శ్రీ హర్ష జన్మదిన వేడుకలు





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 30:**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కుమారుడైన యువ నాయకుడు పుట్ట శ్రీ హర్ష జన్మదిన వేడుకలను కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,శ్రీ హర్షకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... పుట్ట శ్రీ హర్ష సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. గ్రామంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు,స్నేహితులు పాల్గొని పుట్ట శ్రీ హర్షకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువకులు హర్షధ్వానాలతో సందడి చేసి, వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆదక్షుడు బొగిరి భాస్కర్,మాజీ ఉపసర్పంచ్ గర్రేపల్లి సదానందం,సీనియర్ నాయకుడు గర్రేపల్లి నందం,మేకల నర్సయ్య,వార్డు సభ్యుడు ఎరుకల చందు,అన్నం సంతోష్,పీక సతీష్,మేకల హరి,కనుకుల సతీష్, నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షుడు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవామూర్తి వైద్యుడికి ప్రజల ప్రశంసలు

- రోగుల పట్ల అంకితభావం తో సేవలు.
- రోగి ఆరోగ్యమే మా లక్ష్యం అంటూ వైద్యం చేస్తున్న డాక్టర్ శ్రీనాద్.
- శ్రీ సంజీవని హాస్పిటల్ డాక్టర్ మహంకాళి శ్రీనాథ్ వైద్య సేవలు









**రాజన్న సిరిసిల్ల, స్పెషల్ స్టోరీ ప్రజావాణి**
వైద్యం అనేది కేవలం వృత్తి మాత్రమే కాదు.. అది ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని నిరూపిస్తున్నారు సిరిసిల్ల పట్టణం లోని అనంతనగర్ లో ప్రముఖ శ్రీ సంజీవని హాస్పిటల్ ఎంబీబీఎస్, డిఎన్బి జనరల్ మెడిసిన్ వైద్య నిపుణుడు డాక్టర్ మహంకాళి శ్రీనాథ్. రోగుల పట్ల మానవత్వంతో, అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు వైద్యం అందిస్తూ ఎన్నో కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఓపికగా పరిశీలించి సరైన చికిత్స అందించడం ఆయన ప్రత్యేకతగా చెప్పుకుంటున్నారు. అత్యవసర సమయాల్లో కూడా అందుబాటులో ఉంటూ అనేక మంది ప్రాణాలను కాపాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఉచిత సూచనలు నిర్వహించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుతున్నారు. డబ్బు కన్నా మానవత్వానికి ప్రాధాన్యం ఇస్తూ వైద్య సేవలను అందిస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఇలాంటి సేవాభావం కలిగిన వైద్యులను సమాజం గౌరవించాలని పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు పేర్కొన్నారు.
"రోగి ఆరోగ్యమే మా లక్ష్యం"అనే నినాదంతో ముందుకు సాగుతున్న డాక్టర్ మహంకాళి శ్రీనాథ్ కు డాక్టర్స్ డే శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

# యమునమ్మకు పుష్కర శోభ- ఈ 12 రోజులు స్నానం చేస్తే అశ్వమేధయాగం ఫలితం!





: ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి ప్రతి నదికి పుష్కరాలు వస్తాయి. దేవగురువు బృహస్పతి సంచారం ఆధారంగా నదులకు పుష్కరాలు వస్తాయి. హిందూ సంప్రదాయం ప్రకారం పుష్కర స్నానం వలన పాపాలు నశించి మోక్షం లభిస్తుందని విశ్వాసం. ఈ సందర్భంగా ఈ ఏడాది ఏ నదికి పుష్కరాలు రానున్నాయి? పుష్కరాలు ఎప్పుడు ప్రారంభం అవుతాయి? ఎన్ని రోజులు జరుగుతాయి? పుష్కర ఘాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయి? పుష్కరాల్లో ఆచరించాల్సిన విధివిధానాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

ఈ ఏడాది ఏ నదికి పుష్కరాలు? ఎప్పుడు ప్రారంభం?దేవగురువు బృహస్పతి జూన్ 2, మంగళవారం రోజున కర్కాటక రాశిలోకి ప్రవేశించడంతో యమునా నదికి పుష్కరాలు ప్రారంభం అవుతాయి. ఈ పుష్కరాలు జూన్ 13, శనివారం తో ముగుస్తాయి. ఈ పన్నెండు రోజుల పాటు యమునా నది తీరంలో ఆది పుష్కరాలు నిర్వహిస్తారు.పుష్కర ఘాట్లుఉత్తరాఖం డ్ లోని యమునోత్రి వద్ద ఉద్భవించిన యమునా నది ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది. ఈ క్రమంలో యమునోత్రి తో పాటు మధుర, ప్రయాగరాజ్ లోని త్రివేణి సంగమం, కాళీపీ ఘాట్‌లు, ఆగ్రా పరిసర నదీతీర ఘాట్లు పుష్కర స్నానాలకు అత్యంత ప్రసిద్ధి.పుష్కరాలు ఎన్ని రోజులు?

సాధారణంగా బృహస్పతి ఒక రాశిలో ప్రవేశించినప్పుడు, పుష్కరుడు సంబంధిత నదిలోకి ప్రవేశించి ఏడాది కాలం పాటు ఆ నదిలోనే ఉంటాడు. ఈ క్రమంలో ఏడాది మొత్తం ఆ నదికి పుష్కర శోభ ఉన్నప్పటికీ ప్రత్యేకించి మొదటి 12 రోజులు, చివరి 12 రోజులు పవిత్ర పుష్కర స్నానాలు చేయడం పుణ్యప్రదమని భావిస్తారు. ఈ సందర్భంగా పుష్కరాల్లో ఆచరించించాల్సిన విధివిధానాలు తెలుసుకుందాం.పుష్కరాల్లో ఆచరించాల్సిన విధివిధానాలుదశవిధ స్నానాలలో తీర్ధ స్నానం ఉత్తమమైనది అయితే పుష్కర పుణ్య సమయంలో ఆచరించే పుష్కర స్నానం విశేష ఫలదాయకం అని పెద్దలు చెప్తుంటారు. పుష్కర స్నానానికి నదిలో దిగేముందు పురుషులైతే గట్టు మీద ఉన్న మట్టిని, స్త్రీలయితే మట్టికి బదులు పసుపు, కుంకుమ కొద్ది కొద్దిగా మూడు సార్లు నదిలో వేసి, ఆ తరువాతనే నదిలోకి దిగాలని శాస్త్ర వచనం. లేదంటే పుష్కర స్నాన ఫలం దక్కదట.పుష్కర స్నానం ఎలా చేయాలి?

పవిత్ర నదుల్లో పుణ్య స్నానం ఆచరించే ముందు ఇంటి వద్ద స్నానం చేసి మాత్రమే పుష్కర స్నానానికి వెళ్లాలి. భక్తిగా మూడు మునకలు వేసినా సరిపోతుంది. కానీ సబ్బులు, షాంపూలతో మాత్రం నదీ స్నానం చేయకూడదు.ఏ సమయంలో పుష్కర స్నానం చేస్తే ఎలాంటి ఫలితం?పుష్కరాల సమయంలో సూర్యోదయానికి పూర్వం చేసే స్నానం వలన వెయ్యి గోదానాలు చేసినంత పుణ్యం లభిస్తుందని, మధ్యాహ్న సమయంలో చేసే స్నానం వలన వాజపేయ యాగం చేసిన ఫలితం లభిస్తుందని శాస్త్ర వచనం.పుష్కరాల వేళ ఏ దానం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుంది.పుష్కరాల సమయంలో పుష్కర స్నానానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో, దానాలకి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నది. పుష్కర 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో దానానికి ప్రసిద్ధి. సాధారణంగా పుష్కరాలు సమయంలో చేసే పిండ ప్రదానం వలన అశ్వమేధ యాగ ఫలం లభిస్తుందని విశ్వాసం. ఈ క్రమంలో ఏ రోజు ఏ దానం చేయడం వలన ఎలాంటి ఫలితం లభిస్తుందో చూద్దాం. మొదటి రోజు: భూ దానం, ధాన్యం దానం, సువర్ణ దానం, రజత దానం, అన్నదానంరెండో రోజు: రత్న దానం, గో దానం, లవణ దానం, వస్త్ర దానంమూడో రోజు: గుడ అంటే బెల్లం దానం, అశ్వ శాఖ, ఫల దానంనాలుగో రోజు: పాలు, తేనె, నెయ్యి, నూనెఐదో రోజు: ఎద్దులు, ఎద్దుల బండి, నాగలి వంటి వ్యవసాయ పనిముట్లుఆరో రోజు: ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానంఏడో రోజు: గృహ దానం, మంచం, కుర్చీ, పీట లాంటి గృహోపకరణ వస్తువులుఎనిమిదో రోజు: చందనం, కంద మూలాలు, పుష్ప మాలలుతొమ్మిదో రోజు: కంబళ్ళు, దుప్పట్లు, పిండ దానం, దాసీ దానం పదో రోజు: శాకం, కూరగాయలు దానం, సాలగ్రామ దానం, పుస్తక దానం

పదకొండో రోజు: గజ దానంపన్నెండో రోజు: నువ్వుల దానంపితృదేవతల ప్రీత్యర్థంపుష్కర తీర్థంలో పిండప్రదానం చేస్తే, సమస్త నదుల తీరాలలో పిండ ప్రదానం చేసినట్లే అని శాస్త్రం చెబుతోంది. అందుకే స్నానాలతో పాటుగా పిండ ప్రదానానికి కూడా పుష్కర తీరం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ కార్యక్రమాలు సూర్యోదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు మాత్రమే చేయాలి. సూర్యాస్తమయం తర్వాత ఎలాంటి పితృ కార్యక్రమాలు నిర్వహించరాదు.పుష్కర స్నాన మహత్యంనదీ జలాలను సేవిస్తే పాప ప్రక్షాళన జరుగుతుందని, నదీ జలాలలో స్నానమాచరిస్తే మాంద్యం, అలసత్వం మొదలైన శారీరక రుగ్మతలు నశిస్తాయని తైత్తరీయ ఉపనిషత్తు వివరిస్తుంది. పుష్కర స్నానం వలన మోక్షప్రాప్తి కలుగుతుందని బ్రహ్మాండ పురాణం వర్ణిస్తుంది. మనం కూడా యమునా నది పుష్కరాలలో స్నానమాచరించి మోక్షాన్ని పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అభిషేకం చేస్తే నీలిరంగులో మారే పాలు- రాహు దోషాలను తొలగించే నవగ్రహ క్షేత్రం- నాగనాథ స్వామి విశేషాలివే!





తమిళనాడులో నవగ్రహాలకు ప్రత్యేకంగా ఆలయాలు ఉన్న విషయం తెలిసిందే! నవగ్రహాల క్షేత్రాల దర్శనం వల్ల కొన్ని వేల జన్మల నుంచి పీడిస్తున్న గ్రహదోషాలు తొలగుతాయని పురాణాలు చెబుతున్నాయి. ఎందరో పురాణ పురుషులు ఈ నవగ్రహాల క్షేత్రాలను సందర్శించి గ్రహదోషాలు నుంచి విముక్తి పొందిన కథలు ఆధ్యాత్మిక గ్రంథాలలో కోకొల్లలుగా ఉన్నాయి.

**శాస్త్రీయ విజ్ఞానానికి అందని రహస్యాలు**

హిందూ సంప్రదాయం దేవీదేవతలతో పాటు నాగపాములకు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. మన పురాణాల్లో కూడా నాగలోకం, నాగినీలు నాగదేవలు, నాగమణి ప్రస్తావన వినిపిస్తూనే ఉంటుంది. అయితే అవన్నీ ఒట్టి అభూతకల్పనలే అని కొట్టిపడేసే హేతువాదులు కూడా ఉన్నారు. అయితే శాస్త్రీయ విజ్ఞానానికి అందని వింతలు, శాస్త్రజ్ఞులు చెందించని రహస్యాలు ఉన్న దేవాలయాలు భారతదేశంలో ఎన్నో ఉన్నాయి.

**సైన్స్ కు అందని అద్భుతాలు మన ఆలయాలు**

ఎందరో శాస్త్రజ్ఞులు, ఎన్నో పరిశోధనలు చేసి కొన్ని ఆలయాలు సైన్స్ కు అందని అద్భుతాలు అని తేల్చి చెప్పిన విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అలాంటి ఆలయాల్లో ఒకటి రాహువు ఆలయం. రాహువుకు చెందిన ఈ ఆలయం నాగనాథస్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిండి. తమిళనాడులోని తొమ్మిది నవగ్రహ ఆలయాలలో ఒకటైన ఈ ఆలయం కుంభకోణం నగర౦ నుంచి తూర్పు దిక్కున 7 దూరంలో ఉన్న తిరునగేశ్వరంలో ఉంది.

**తిరునగేశ్వరం నాగనాథ ఆలయ విశేషాలు**

తిరునగేశ్వరం నాగనాథస్వామి ఆలయంలో పరమేశ్వరుడు నాగనాథస్వామిగా తన సతి గిరి గుజాంబికతో కలిసి వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో ప్రధాన దైవమైన నాగనాథస్వామికి ఇరువైపులా సరస్వతి, లక్ష్మీదేవి వెలసి విశేషం.

**భార్యలతో వెలసిన రాహువు**

తిరునగేశ్వరం నాగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక మందిరంలో వెలసిన రాహు భగవానుని దర్శించుకోవచ్చు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ రాహువు ఇద్దరు భార్యలు నాగకన్ని, నాగవల్లితో కలిసి దర్శనమిస్తాడు. రాహువు ఒక శాపం నుంచి విముక్తి పొందటానికి ఈ ఆలయంలో శివుని పూజించాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. సాధారణంగా ఇతర నవగ్రహ దేవాలయాలలో రాహువు సర్ప ముఖంతో దర్శనమిస్తే, నాగనాథ్ స్వామి ఆలయంలో మాత్రం రాహువు మానవ ముఖాన్ని కలిగి ఉండటం విశేషం. జ్యోతిష్య శాస్త్రం రాకారం నాగ దోష పరిహారం చేసే ఒకే ఒక్క ఆలయంగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందిండి.

**ఆకట్టుకునే చోళుల నిర్మాణ శైలి!**

ఈ ఆలయంలో రాహుభగవానుని విగ్రహం నైరుతి మూలలో ఉంది. ఆలయ ప్రాంగణంలో కొన్ని మండపాలు, బురుజుల గోపురాలు, ఎత్తైన ప్రాకారాలు ఉన్నాయి. చూడటానికి కోట గోడల్లా ఉండి, బయటి ప్రాకారాలతో కలసి ఉన్న 4 ప్రవేశ బురుజులను చూడవచ్చు. దక్షిణం వైపున 4 మండపాలతో కూడి చుట్టూ రథం రూపంలో 100 స్థూపాల మండప౦ ఉన్న ఒక చెరువును చూడవచ్చు. ఈ ఆలయ నిర్మాణం చోళుల శైలిని పోలి ఉంటుంది.

**నీలిరంగులో మారే పాలు**

ఈ ఆలయంలో ప్రధానంగా పూజలందుకుంటున్నది రాహువు. నాగదోషంతో బాధపడేవారు రాహుకాలంలో రాహువు విగ్రహం మీద పాలు పోస్తే, అవి నీలి రంగులోకి మారి, కిందకు జారి పడిన తర్వాత మళ్ళీ తెల్లని పాల రంగులోకి మారతాయి. రాహు దోషం ఉన్నవారు, నాగ దోషం ఉన్నవారు ఈ ఆలయంలో రాహుకాలంలో రాహుభగవాన్ కి పాలాభిషేకం చేస్తున్నప్పుడు ఆ పాలు కంఠం నుంచి దిగగానే, గొంతు వద్ద నీలం రంగు గా మారుతుంది. అనంతరం ఆ పాలు నేలపై పడినప్పుడు తెల్లగా కావడం విశేషం. ఈ వింతను చూడడానికి రాహుకాలంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. రాహువు విగ్రహంపై పోసిన పాలు నీలిరంగులోకి మారి ప్రతి ఒక్కరికి కనబడటం ఈ ఆలయం లోని ఒక ముఖ్య విశేషం.నాగమణినే కారణమా?ఇలా పాలు నీలి రంగులోకి మారడానికి నాగమణినే కారణమని పురాణాల కథనం. విష్ణు పురాణం, గరుడ పురాణంలో కూడా ఈ నాగమణి ప్రస్తావన ఉంది.ఎలా చేరుకోవాలి?ఎంతో మహిమాన్విత మైన ఆలయాన్ని దర్శించుకోవడానికి వెళ్లాలంటే శనివారం ఉదయం 9 గంటల నుంచి 10:30 లోపు కానీ, ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 6:30 మధ్యలో కానీ వెళ్లాలి. కుంభకోణం వరకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి రైలు సౌకర్యాలున్నాయి. అక్కడ నుంచి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరునగేశ్వరం ఆలయానికి సులభంగా చేరుకోవచ్చు.మనం కూడా తిరునగేశ్వరం ఆలయాన్ని సందర్శించి సకల గ్రహ దోషాలు నుంచి విముక్తి పొందుదాం.ఓం రాహవే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా - ఈ ఆయుర్వేద చిట్కాలు మేలు చేస్తాయట!



కేవలం అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాన్ని కూలంకశంగా పేర్కొంది ఆయుర్వేద శాస్త్రం. కేవలం ఆరోగ్య పరంగా మాత్రమే కాదు జుట్టు సమస్యలకు ఆయుర్వేదంలో చికిత్సలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జుట్టు రాలడం తగ్గి, ఒత్తుగా, పొడవుగా పెరగడానికి ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన ఆయుర్వేద చిట్కాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!నూనెతో మసాజ్ : క్రమం తప్పకుండా తలను నూనెతో మసాజ్ చేయడం అనేది ఆయుర్వేదంలో అత్యంత ఉత్తమమైన అలవాటు. దీని వల్ల జుట్టుకే కాకుండా మొత్తం శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి, నువ్వులు లేదా బాదం నూనెతో మసాజ్ చేయడం వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగవుతుందని చెబుతున్నారు. ఫలితంగా, కుదుళ్లకు అవసరమైన పోషకాలు అంది, జుట్టు రాలడం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం లాంటి సమస్యలు తగ్గుతాయని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా హెర్బల్ హెయిర్ రిన్స్ : తలస్నానానికి శీకాకాయ్, కుంకుడుకాయలు, ఉసిరికాయ వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి స్కాల్ప్ జూఎ స్థాయిని సమతుల్యం చేయడానికి, చుండ్రును నియంత్రించడానికి సహాయపడతాయని అంటున్నారు. అంతేకాదు, కురులను సహజంగా మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయట.సమతులాహారం, నీరు : విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం వల్ల జుట్టుకు లోపలి నుంచి పోషణ అందుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, ఆకుకూరలు, పండ్ల వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు దృఢంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, చిన్నవయసులోనే జుట్టు తెల్లబడకుండా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల జుట్టు మందం, స్థితిస్థాపకతకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.డ్రైయర్ వద్దు : హీట్ స్టైలింగ్ పరికరాలు జుట్టును తాత్కాలికంగా అందంగా మార్చినప్పటికీ, తీవ్రచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, మైన వేడివల్ల జుట్టులోని సహజ తేమ, కెరాటిన్ ప్రొటీన్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, విపరీతంగా రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, తలస్నానం చేసిన తర్వాత జుట్టును ఫ్యాన్చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ? గాలికే ఆరనివ్వాలని సూచిస్తున్నారు. హెయిర్ డ్రయర్ వాడడం హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్? స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లు బలహీనపడతాయ ట. దీంతో జుట్టు ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు జుట్టును లూజ్?గా జడ వేసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. ఇది జుట్టు చిక్కుబడకుండా, రాలిపోకుండా చేస్తుందని తెలియజేస్తున్నారు.తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ : నిద్ర, మానసిక ప్రశాంతత అనేవి కేవలం ఆరోగ్యానికే కాదు, ఒత్తుగా పెరిగే జుట్టుకు కూడా అత్యంత ముఖ్యమంటున్నారు నిపుణులు . మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయట. ఇవి జుట్టు కుదుళ్లను బలహీనపరచడం, జుట్టు రాలడానికి, తెల్లబడటానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లోతైన శ్వాస వంటి పద్ధతులు ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయని సూచిస్తున్నారు. అలాగే, సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుసా_యని సలహా ఇస్తున్నారు.సూర్యరశ్మి నుంచి రక్షణ : సూర్యుడి నుంచి చ్చే అతినీలలోహిత కిరణాలు జుట్టులోచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ని కెరాటిన్ ప్రొటీన్?ను దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో జుట్టు పొడిబారడం, రంగు మారిపోవడం, చిట్లిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో జుట్టుకు నూనెను రాసుకోవడం, టోపీలు లేదా స్కార్ఫ్?లు ధరించడం వల్ల కురులకు యూవీ కిరణాల నుంచి రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. తద్వారా జుట్టు రంగు మారకుండా ఉంటుందని ఎచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా,ˇలహా ఇస్తున్నారు.చీటుజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఐఫోన్ 18 సిరీస్ లాంఛ్ డేట్ లీక్.. భారీగా పెరగనున్న ధరలు!



యాపిల్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఐఫోన్ 18 సిరీస్' (ఖూప్త్రశీఅవ 18 ంవతీఱవం) ఈ ఏడాది సెప్టెంబర్‌లో లాంఛ్ అయ్యే అవకాశం ఉంది. ఈ నెక్స్ట్-జనరేషన్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ల లాంఛ్ తేదీని యాపిల్ సంస్థ ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, సెప్టెంబర్ రెండో వారంలో ఇవి మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉందని ప్రముఖ జర్నలిస్ట్ అంచనా వేశారు.కొత్త లైనప్ (ఫోల్డబుల్ ఐఫోన్): ఈ 2026 ఐఫోన్ లైనప్‌లో ఐఫోన్ 18 ప్రో ఐఫోన్ 18 ప్రో మాక్స్ లతో పాటు, యాపిల్ మొట్ట మొదటి ఫోల్డబుల్ ఐఫోన్ 'ఐఫోన్ అల్ట్రా' () కూడా ఉండే అవకాశం ఉందని రూమర్స్ వినిపిస్తున్నాయి.భారీగా పెరగనున్న ధరలు: ఒక మార్కెట్ రీసెర్చ్ సంస్థ అంచనా ప్రకారం.. యాపిల్ ఇటీవలి ధరల పెంపు ధోరణిని బట్టి చూస్తే, రాబోయే ఐఫోన్ 18 ప్రో మోడల్స్ ధరలు మునుపటి కంటే (ఖరీద్రైనవిగా) ఉండవచ్చని తెలుస్తోంది.

ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ అల్ట్రా లాంఛ్ టైమ్?లైన్: బ్లూమ్‌బెర్గ్‌కు చెందిన మార్క్ గుర్మాన్ తన 'పవర్ ఆన్' న్యూస్‌లెటర్ తాజా ఎడిషన్‌లో యాపిల్ ఐఫోన్ లాంఛ్ ఈవెంట్‌లు సాధారణంగా అమెరికాలో లేబర్ డే హాలిడే తర్వాత, సెప్టెంబర్‌లోని మొదటి మంగళవారం లేదా బుధవారం జరుగుతాయని తెలిపారు. ఈ షెడ్యూల్ వల్ల సెప్టెంబర్ మధ్య నాటికి అమ్మకాలు ప్రారంభించడానికి, క్వార్టర్ ముగిసేలోపు ఆదాయాన్ని గుర్తించడానికి, అలాగే హాలిడే షాపింగ్ సీజన్‌కు ముందే రిటైల్ ఛానల్లలో స్టాక్ ఉంచడానికి టెక్ దిగ్గజానికి తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.బ్లూమ్‌బెర్గ్ జర్నలిస్ట్ మార్క్ గుర్మన్ అంచనా ప్రకారం, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మాక్స్?లతో పాటు మొదటి ఫోల్డబుల్ మోడల్ 'ఐఫోన్ అల్ట్రా' లాంఛ్?కు సెప్టెంబర్ 8 అత్యంత అనుకూలమైన తేదీ కావచ్చు.అమెరికాలో ఈ ఏడాది సెప్టెంబర్ 7న 'లేబర్ డే' హాలిడే ఉంది. ఈ కారణంగా, యాపిల్ తన గ్రాండ్ లాంఛ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 9న కూడా నిర్వహించే అవకాశం ఉంది. ఈవెంట్‌కు హాజరయ్యే వారికి ప్రయాణించడానికి ఒక రోజు అదనంగా సమయం దొరుకుతుందనే ఉద్దేశంతో యాపిల్ ఈ నిర్ణయం తీసుకోవచ్చని నివేదికలు చెబుతున్నాయి.ముఖ్యంగా, యాపిల్ గతంలో కూడా ఇదే విధమైన షెడ్యూల్‌ను అనుసరించింది. 2025లో తన మునుపటి జనరేషన్ 'ఐఫోన్ 17 సిరీస స్మార్ట్‌ఫోన్‌లను కూడా సెప్టెంబర్ 9వ తేదీనే అధికారికంగా లాంఛ్ చేసింది.లాంఛ్ డేట్‌తో పాటు, రాబోయే ఐఫోన్ 18 లైనప్ ధరల గురించి కూడా మార్కెట్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇటీవల యాపిల్ సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ.. విడిభాగాల భారీగా పెరుగుతున్నప్పటికీ, ఆ భారాన్ని కస్టమర్లపై పడకుండా ఇప్పటివరకు కాపాడుతూ వచ్చామని తెలిపారు. అయితే, భవిష్యత్తులో ఈ అదనపు ఖర్చులను కంపెనీయే పూర్తిగా భరించడం సాధ్యం కాకపోవచ్చని ఆయన స్పష్టం చేశారు.దీనికి తగ్గట్టుగానే, యాపిల్ సంస్థ ఇప్పటికే మ్యాక్ కంప్యూటర్స్, మ్యాక్‌బుక్, ఐప్యాడ్, యాపిల్ టీవీ, హోమ్‌పాడ్ వంటి వివిధ కేటగిరీల డివైజ్‌ల ధరలను పెంచింది. అయితే ఇప్పటివరకు ఇండియా, లేదా గ్లోబల్ మార్కెట్లలో ఐఫోన్ల ధరలను మాత్రం యాపిల్ ఇంకా పెంచలేదు. ఈ నేపథ్యంలో రాబోయే ఐఫోన్ 18 సిరీస్‌తోనే ఆ ధరల పెంపు మొట్టమొదటిసారిగా ఉండబోతోందని మార్కెట్ వర్గాల అంచనా.ప్రముఖ మార్కెట్ రీసెర్చ్ సంస్థ ఐడీసీ (×ణజ), అప్?కమింగ్ ఐఫోన్ 18 లైనప్ ధరలపై సరికొత్త అంచనాను విడుదల చేసింది (జఱు మీఖష=బఎశీతీం). ఈ నివేదిక ప్రకారం, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మాక్స్ మోడల్స్ ధరలు ప్రస్తుతం ఉన్న మోడల్స్ కంటే ఏకంగా వ200 (సుమారు రూ. 18,800) వరకు పెరిగే అవకాశం ఉంది.

# బెంగళూరుకు మకాం మార్చిన పాండ్య



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక నిర్ణయం తీసుకున్నాడు. తన క్రికెట్ కెరీర్‌ను మరింత కాలం పొడిగించుకునేందుకు బెంగళూరుకు మకాం మార్చాడు. తన రోజువారీ ప్రాక్టీస్‌తో పాటు ఫిట్‌నెస్ మెరుగుపర్చుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇక నుంచి పూర్తి కాలం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ)లో గడపనున్నాడు. జాతీయ జట్టు, ఐపీఎల్‌కు ఆడని సమయంలో బీసీసీఐ సీఓఈలో ట్రైనింగ్ తీసుకోనున్నాడు. సాధారణంగా క్రికెటర్లు గాయాలపాలైనప్పుడు మాత్రమే ఇక్కడికి వస్తుంటారు. కానీ, హార్దిక్ ఈ కేంద్రాన్ని తన సొంత హోమ్ బేస్‌గా మార్చుకున్నాడు. ఇలా చేసిన తొలి భారత సీనియర్ క్రికెటర్‌గా నిలిచాడు. బరోడాకు చెందిన హార్దిక్ పాండ్యా.. ప్రస్తుతం ముంబైలోని లోయర్ పరేల్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. అక్కడ ట్రైనింగ్ కోసం ముంబై ఇండియన్స్ హై-పర్‌ఫార్మెన్స్ సెంటర్‌కు వెళ్తున్నాడు. అయితే విపరీతమైన ట్రాఫిక్ వల్ల రోజూ గంటల కొద్దీ ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ప్రయాణ అలసట నుంచి విముక్తి పొందేందుకు.. అలాగే మెరుగైన ట్రైనింగ్ కోసం హార్దిక్ పాండ్యా బెంగళూరుకు మాకాం మార్చాడు. బెంగళూరు శివార్లలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సమీపంలోనే ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. రాబోయే ఐదారేళ్ల పాటు భారత్ తరఫున వైట్‌బాల్ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా హార్దిక్ సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా తొడకండరాల గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ గాయంతోనే అతను అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఇంగ్లండ్ పర్యటనకు దూరమయ్యాడు. గత 6 నెలల్లో ఎక్కువ భాగం బెంగళూరులో సీఓఈలోనే గడిపిన హార్దిక్ పాండ్యా.. త్వరలోనే మళ్లీ రిహాబిలిటేషన్ ప్రారంభించనున్నాడు. గత రెండేళ్లలో చీలమండ, నడుము నొప్పి సమస్యలతో హార్దిక్ ఆటకు దూరమయ్యాడు. 2023 వన్డే ప్రపంచకప్ మధ్యలోనే చీల మండ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. ఈ క్రమంలోనే ఫిట్‌నెస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హార్దిక్ నిశ్చయించుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటన తర్వాత జింబాబ్వే సిరీస్‌తో హార్దిక్ రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించి.. బీసీసీఐ పరీక్షల్లో నెగ్గితేనే భారత జట్టులోకి వస్తాడు. బెంగళూరుకు మకాం మార్చిన హార్దిక్ పూర్తిగా ఫిట్ అవుతాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# వివాదంలో చిక్కుకున్న శశాంక్ సింగ్

తమ ఇంట్లో పనిచేసే వంట మనిషిపై భౌతిక దాడికి పాల్పడటం, అసభ్య పదజాలంతో దూషించడం, బలవంతంగా గదిలో బంధించారనే ఆరోపణలపై భోపాల్ పోలీసులు వీరిపై శనివారం (జూన్ 29, 2026) క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వీరి కుటుంబ డ్రైవర్ మిశ్రాను కూడా సహ నిందితుడిగా చేర్చారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని రాతీబడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ ఘోర ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లోని రీవా జిల్లాకు చెందిన విపేంద్ర సింగ్ తోమర్ (31) అనే వ్యక్తి పరిచయస్తుల ద్వారా జూన్ 25న భోపాల్‌లోని మెందోరి గ్రామంలో ఉన్న ఈ మాజీ ఐపీఎస్ అధికారి బంగ్లాలో వంట మనిషిగా చేరాడు. నెలకు రూ.15,000 జీతంతో పాటు ఉచిత వసతి, భోజనం ఇస్తామని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా సహాయం చేస్తామని నమ్మించి అతడిని పనిలో పెట్టుకున్నారు. బాధితుడు విపేంద్ర సింగ్ తోమర్ పోలీసులకు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ప్రకారం..




తాను పనిలో చేరిన కొన్ని గంటల్లోనే వండిన ఆహారం నాణ్యత, రుచి బాలేదంటూ శశాంక్ సింగ్ కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశారు. బూతు పురాణంతో వేధించడం ప్రారంభించారు. ఇంట్లోని ఘోరమైన వాతావరణాన్ని చూసి తాను ఉద్యోగం వదిలేసి సొంతూరికి వెళ్ళిపోతానని చెప్పడంతో నిందితులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. బాధితుడు బయటి వ్యక్తులకు సమాచారం అందించకుండా ఉండేందుకు అతని మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నారు. వారి నుంచి తనను తాను రక్షించుకోవడానికి విపేంద్ర ఒక గదిలోకి వెళ్లి తలుపు వేసుకోగా.. క్రికెటర్ శశాంక్ సింగ్, ఆయన ఐపీఎస్ తండ్రి మరియు డ్రైవర్ కలిసి గది తలుపులు బద్దలుకొట్టి లోపలికి దూసుకెళ్లారు. విపేంద్రపై తీవ్రంగా భౌతిక దాడి (బేగరితనం) చేసి, గాయపరిచి బంగ్లా నుండి బయటకు గెంటివేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు అతనికి వైద్య పరీక్షలు నిర్వహించారు. విపేంద్ర ముఖం, శరీరంపై స్పష్టమైన గాయాల గుర్తులు ఉన్నట్లు వైద్య నివేదికలో నిర్ధారణ అయింది. ఒకవైపు ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన తర్వాత పంజాబ్ కింగ్స్ ఫినిషర్‌గా శశాంక్ సింగ్ ప్రదర్శనలపై విమర్శలు వస్తున్న తరుణంలో, మైదానం బయట ఇలాంటి సీరియస్ క్రిమినల్ కేసు నమోదు కావడం క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై భోపాల్ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ క్రికెట్ జట్టు మెంటార్‌గా వసీం జాఫర్

హైదరాబాద్ క్రికెట్ జట్టుకు పూర్వ వైభవం తెచ్చేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (ఎజూ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవాళీ క్రికెట్ దిగ్గజం, టీమిండియా మాజీ ఓపెనర్ వసీం జాఫర్‌ను రాబోయే రెండేళ్ల కాలానికి జట్టు మెంటార్‌గా నియమించింది. ఇటీవల 'హెడ్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్'గా బాధ్యతలు చేపట్టిన అంబటి రాయుడు ప్రోద్భలంతోనే జాఫర్ ఈ పదవికి ఎంపికైనట్లు తెలుస్తోంది. రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఉన్న 48 ఏళ్ల జాఫర్ రాకతో హైదరాబాద్ టీమ్‌కు కొత్త బూస్ట్ రానుంది. టీమిండియా మాజీ ఓపెనర్ వసీం జాఫర్ , హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మెంటార్‌గా నియమితులయ్యాడు. భారత దేశవాళీ క్రికెట్‌లో 'రెడ్ బాల్' (ఫస్ట్-క్లాస్) ఫార్మాట్‌లో దిగ్గజంగా పేరుసంపాదించిన జాఫర్.. వచ్చే రెండేళ్ల పాటు హైదరాబాద్ జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ఇటీవలే అంబటి రాయుడును హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'హెడ్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్'గా నియమించింది. తాజాగా అనుభవజ్ఞుడైన జాఫర్‌ను మెంటర్‌గా తీసుకుంది. అయితే.. రాయుడు ప్రోద్భలంతోనే జాఫర్‌ను ఈ పదవికి ఎంపిక చేసినట్టు సమాచారం. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించాడు వసీం జాఫర్. 1996 నుంచి 2020



వరకు సాగిన తన అద్భుతమైన 24 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లను అతడు అధిగమించాడు. 260 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 50.67 సగటుతో 19,410 పరుగులు సాధించాడు. ఇందులో 57 సెంచరీలు, 91 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. భారత దేశవాళీ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అలాగే, రంజీ ట్రోఫీ చరిత్రలో 238 ఇన్నింగ్స్‌లలో 12,038 పరుగులు చేసి అత్యధిక పరుగులు సాధించిన రికార్డును కూడా జాఫర్ తన పేరిట లిఖించుకున్నాడు. ఇక 48 ఏళ్ల జాఫర్ భారత్ తరపున 31 టెస్టులు ఆడాడు. ఇందులో 5 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు సహా.. 1,944 పరుగులు ఉన్నాయి. జాఫర్‌కు కోచింగ్‌లో అనుభవం ఉంది. అతడు పంజాబ్, ఉత్తరాఖండ్, ఒడిశా జట్లకు ప్రధాన కోచ్‌గా పనిచేశాడు. గత సీజన్‌లో విదర్భ జట్టుకు బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా సేవలందించాడు. అంతేకాకుండా బంగ్లాదేశ్ అండర్-19 జట్టుకు బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా కూడా పనిచేశాడు. 2019-23 వరకు ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. రెండుసార్లు (1937-38, 1986-87) రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా నిలిచిన హైదరాబాద్ జట్టు ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో తన ప్రాభవాన్ని కోల్పోయింది. 2025-26 రంజీ ట్రోఫీలో హైదరాబాద్.. ఎలైట్ గ్రూప్-డిలో నాలుగో స్థానంలో నిలిచింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టీ20 పోటీలో, ఎలైట్ గ్రూప్ బిలో అగ్రస్థానంలో నిలిచింది. కానీ సూపర్ లీగ్ గ్రూప్-బిలో రెండో స్థానం నిలిచి, ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. విజయ్ హజారే ట్రోఫీలో, హైదరాబాద్.. గ్రూప్-బిలో ఆరో స్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయింది.



# పరాగ్వే చేతిలో జర్మనీ ఓటమి

### - జర్మనీ టోర్నీ నుంచి అవుట్

ఫిఫా వరల్డ్ కప్ 2026 రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్ లో జర్మనీ టీమ్‌కు కోలుకోలేని షాక్ తగిలింది. సోమవారం ఫాక్స్‌బరో వేదికగా జరిగిన హై-డ్రామా మ్యాచ్ లో పరాగ్వే చేతిలో పెనాల్టీ షూటౌట్ లో 3-4 తేడాతో జర్మనీ ఓడిపోయి టోర్నీ నుంచి అవుట్ అయింది. వరల్డ్ కప్ హిస్టరీలోనే జర్మనీ ఒక పెనాల్టీ షూటౌట్ లో ఓడిపోవడం ఇదే ఫస్ట్ టైమ్ కావడం గమనార్హం. అంతకుముందు నిర్ణీత సమయంలోగా ఇరు జట్లూ 1-1 తో డ్రా చేసుకున్నాయి. మ్యాచ్ ఫస్ట్ హాఫ్ లో జూలియో ఎన్సిసో పవర్‌ఫుల్ హెడర్ గోల్ తో పరాగ్వేకు ఊహించని లీడ్ ఇచ్చాడు. అయితే సెండ్ హాఫ్ 54వ నిమిషంలో జర్మనీ స్టార్ కై హావెర్ట్జ్ టోర్నీలో తన థర్డ్ గోల్ కొట్టి స్కోరును ఈక్వల్ చేశాడు. ఎక్స్‌ట్రా టైమ్‌లో జర్మనీ ప్లేయర్ జోనాథన్ తా కొట్టిన గోల్ ను వీఏఆర్ రివ్యూ ద్వారా అంపైర్ రద్దు చేశాడు. దీంతో మ్యాచ్ పెనాల్టీ షూటౌట్ కు దారితీసింది. ఈ నెర్వ్-జాంగ్లింగ్ షూటౌట్ లో పరాగ్వే గోల్ కీపర్ ఒర్లాండో గిల్ అద్భుతమైన డైవ్‌లతో కై హావెర్ట్జ్, నిక్ వోల్టెమేడ్‌ల షాట్లను బ్లాక్ చేసి హీరోగా నిలిచాడు. పరాగ్వే ప్లేయర్లు రెండు విన్నింగ్ ఛాన్సెస్ మిస్ చేసుకున్నప్పటికీ, జర్మనీ డిఫెండర్ జోనాథన్ తా కొట్టిన లాస్ట్ షాట్ బార్ పై నుంచి బయటకు వెళ్ళిపోయింది. కరెక్ట్ టైమ్ లో వచ్చిన ఛాన్స్ ను పరాగ్వే ప్లేయర్ జోస్ కెనాల్ గోల్ గా మార్చి జర్మనీని టోర్నీ నుంచి పంపించేశాడు. 2014 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఫస్ట్ టైమ్ నాకౌట్ చేరిన జర్మనీకి ఇది ఊహించని పెద్ద పరాభవం. మరొక క్రేజీ మ్యాచ్ లో మొరాకో టీమ్ కూడా పెనాల్టీ షూటౌట్ లో నెదర్లాండ్స్ ను దెబ్బకొట్టి లాస్ట్ 16 లోకి దూసుకెళ్లింది. మాంటెర్రే వేదికగా జరిగిన ఈ మ్యాచ్ ఎక్స్‌ట్రా టైమ్ ముగిసేసరికి 1-1 తో టై అయింది. డచ్ టీమ్ మ్యాచ్ సెండ్ హాఫ్ లో కోడి గ్యాక్పో కొట్టిన సూపర్ గోల్ తో విక్టరీకి చాలా క్లోజ్ గా వచ్చింది. తన పుట్టబోయే కొడుకు చనిపోయాడని పార్ట్‌నర్ కన్ఫర్మ్ చేసిన కొన్ని రోజుల్లోనే గ్యాక్పో ఈ ఎమోషనల్ గోల్ కొట్టడం అందరినీ కదిలించింది. అయితే మ్యాచ్ స్టాపేజ్ టైమ్ ఫస్ట్ నిమిషంలో మొరాకో ప్లేయర్ ఇస్సా డియోప్ ఒక డ్రామాటిక్ హెడర్ గోల్ కొట్టి నెదర్లాండ్స్ విక్టరీ ఆశలను దెబ్బకొట్టాడు. షూటౌట్ లో మొరాకో గోల్ కీపర్ యాసిన్ బౌనో కీ రోల్ ప్లే చేశాడు. నెదర్లాండ్స్ తరఫున ఫిఫ్త్ పెనాల్టీ కొట్టిన క్రిసెన్సియో సమ్మర్‌విల్లే షాట్ ను బౌనో అద్భుతంగా బ్లాక్ చేశాడు. ఆ వెంటనే మొరాకో స్ట్రైకర్ ఇస్మాయిల్ సైబారీ పవర్‌ఫుల్ విన్నింగ్ స్పాట్-కిక్ తో గోల్ కొట్టి షూటౌట్ లో 3-2 తో నెదర్లాండ్స్ కథ ముగించాడు. ఈ సంచలన విజయంతో మొరాకో టీమ్ శనివారం హ్యూస్టన్ వేదికగా జరగబోయే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ లో కెనడాతో తలపడనుంది. ప్రెజర్ సిట్యుయేషన్స్ లో నెదర్లాండ్స్ ఫెయిల్ అయిందని, మొరాకో కీపర్ బౌనో వరల్డ్ క్లాస్ పర్ఫార్మెన్స్ తో మ్యాచ్ ను చేంజ్ చేశాడు.



# ఇంగ్లండ్‌తో తొలి రెండు టీ20లకు వైభవ్ వద్దు

### - భారత మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్

ఐర్లాండ్ చేతిలో చిత్తుగా ఓడిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. బుధవారం నాటింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ కీలక సిరీస్ గురించి భారత మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడాడు. తొలి రెండు టీ20ల కోసం భారత తుది జట్టును అంచనా వేసాడు. అయితే ఈ జట్టులో టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి శ్రీకాంత్ చోటు కల్పించలేదు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లను ఎంపిక చేశారు. వైభవ్‌ను పక్కన పెట్టడంపై శ్రీకాంత్ మాట్లాడుతూ.. 'ఐర్లాండ్‌తో జరిగిన రెండో టీ20లోనే వైభవ్ సూర్యవంశీ 100 శాతం ఆడాల్సింది. తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చి.. వైభవ్‌కు అవకాశం ఇవ్వాల్సింది. ఐపీఎల్‌లో కష్టమైన పరిస్థితుల్లో రాణించిన వైభవ్, బహుశా ఆ మ్యాచ్ గెలిపించే వాడేమో. కానీ అక్కడ అవకాశం ఇవ్వనందున, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు టీ20ల్లో అతన్ని నేరుగా తుది జట్టులోకి తీసుకోలేం'అని స్పష్టం చేశారు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్ సిరీస్‌లో భారత ఓపెనర్లు ఘోరంగా విఫలమయ్యారు. తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 49 పరుగులు చేయగా.. సంజూ శాంసన్ డకౌట్ అయ్యాడు. ఇక రెండో టీ20లో ఇద్దరూ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగారు. తొలి మ్యాచ్‌లో 183 పరుగుల లక్ష్య ఛేదనలో 34 పరుగుల తేడాతో ఓడిన భారత్, రెండో మ్యాచ్‌లో కేవలం ఒక పరుగు తేడాతో పరాజయం పాలైంది. ఐర్లాండ్ చేతిలో భారత్‌కు ఇదే తొలి సిరీస్ ఓటమి.

# మెదక్‌పై ఘనవిజయం సాధించిన కరీంనగర్



టీజీ20 లీగ్‌లో భాగంగా మంగళవారం మెదక్ ఫాల్కన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కరీంనగర్ డైమండ్స్ 133 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. రాదేశ్ సెంచరీతో చెలరేగడంతో మొదట బ్యాటింగ్ చేసిన కరీంనగర్ భారీ స్కోరు సాధించగా, ఆ తర్వాత ఆ జట్టు బౌలర్లు సమిష్టిగా రాణించి మెదక్ ఫాల్కన్స్‌ను తక్కువ స్కోరుకే కుప్పకూల్చారు. మెదక్ ఫాల్కన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కరీంనగర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 232 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ సాత్విక్ రెడ్డి (35; 18 బంతుల్లో 2 సిక్సర్లు, 4 ఫోర్లు) వేగంగా తమ జట్టుకు మంచి పునాది వేశాడు. అయితే తన్మయ్ అగర్వాల్ (11), రావురి శరణ్ (11) తక్కువ స్కోరుకే అవుట్ కావడంతో కరీంనగర్ జట్టు 58 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. అయితే నాలుగో డౌన్‌లో వచ్చిన రాహుల్ రాదేశ్ (101; 48 బంతుల్లో 8 సిక్సర్లు, 8 ఫోర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో మెదక్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. కేవలం 30 బంతుల్లోనే అర్ధ శతకాన్ని పూర్తి చేసుకున్న రాదేశ్, ఆ తర్వాత మరింతగా చెలరేగిపోయాడు. కేవలం మరో 16 బంతుల్లోనే సెంచరీ మార్కును దాటేశాడు. మరోవైపు చందన్ సహాని (56; 36 బంతుల్లో 3 సిక్సర్లు, 5 ఫోర్లు) అర్ధ శతకంతో రాదేశ్‌కు చక్కని సహకారం అందించాడు. రాదేశ్-చందన్ జోడీ నాల్గో వికెట్‌కు ఏకంగా 163 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి తమ జట్టును పటిష్ట స్థితికి చేర్చింది. ముఖ్యంగా ఇన్నింగ్స్ చివరి ఓవర్లలో వీరిద్దరూ భారీగా పరుగులు రాబట్టారు. అశ్విన్ రామ్ వేసిన 15వ ఓవర్లో రాదేశ్ నాలుగు సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్‌లో ఏకంగా 35 పరుగులు రావడం గమనార్హం. రవితేజ, కార్తికేయ బౌలింగ్‌లోనూ వీరిద్దరూ పరుగుల వరద పారించారు. సాయివరుణ్ వేసిన 19వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన రాదేశ్ తన సెంచరీ పూర్తి చేశాడు. కరీంనగర్ జట్టు చివరి 10 ఓవర్లలోనే ఏకంగా 147 పరుగులు పిండుకోవడం గమనార్హం. ఇక మెదక్ ఫాల్కన్స్ బౌలర్లలో సాయివరుణ్, కార్తికేయ, మధుకర్, రవితేజ చెరో వికెట్ చొప్పున తీశారు. ఇక 233 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన మెదక్ ఫాల్కన్స్ జట్టు కరీంనగర్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసింది. ఓపెనర్ ఇషాన్ శర్మ (0) మొదటి ఓవర్ ఐదో బంతికే హరీశ్ ఠాకూర్ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఏ ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. కరీంనగర్ బౌలర్లు కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో వరుస వికెట్లు పడగొట్టడంతో, మెదక్ ఫాల్కన్స్ జట్టు 18 ఓవర్లలో కేవలం 99 పరుగులకే ఆలౌట్ అయింది. కరీంనగర్ బౌలర్లలో ఆశిశ్ శ్రీవాత్సవ 2, శుభమ్ శర్మ 2, సాత్విక్ రెడ్డి 1, సతీశ్ కుమార్ 1, నారాయణ తేజ 1, అఖిల్ 1, హరీశ్ ఠాకూర్ 1 వికెట్ చొప్పున పడగొట్టారు. కాగా, ఇప్పటి వరకు ఈ లీగ్‌లో ఐదు మ్యాచులు ఆడిన ఈ టీమ్‌కు ఇది వరుసగా నాలుగో ఓటమి కావడం గమనార్హం. మరో వైపు తాజా భారీ విజయంతో టీజీ 20 లీగ్‌లో కరీంనగర్ డైమండ్స్ తమ నెట్ రన్ రేట్‌ను భారీగా మెరుగుపరుచుకుని పాయింట్ల పట్టికలో ముందు దూసుకుపోయింది.

# ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో..

## సుబ్రమణ్యస్వామిపై నాగవంశీ వ్యాఖ్యలపై దుమారం

ద




యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ప్రకటించిన సరికొత్త మైథలాజికల్ చిత్రం అప్పుడే సోషల్ మీడియాలో ఒక పెద్ద వివాదానికి కేంద్రబిందువుగా మారింది. సుబ్రహ్మణ్య స్వామి నేపథ్యంతో రాబోతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ భారీ అంచనాలను పెంచినప్పటికీ, నిర్మాత సూర్యదేవర నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక క్యాప్షన్ తమిళ నెటిజన్లకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. మురుగన్‌ను ఉద్దేశించి ఆయన ఉత్తరాదిన జన్మించి, హృదయభూమిలో రూపుదిద్దుకుని, దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు అని పోస్ట్ చేయడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. తమిళ సంస్కృతి, ప్రాచీన సంగం సాహిత్యం ప్రకారం మురుగన్‌ను తమిళుల దేవుడు అని పిలుస్తారు కాబట్టి, ఆయనను ఉత్తరాదిన జన్మించాడని అనడంపై తమిళ సినీ ప్రియులు తీవ్రంగా మండిపడుతున్నారు. అంతేకాకుండా, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తమిళానికి బదులు సంస్కృత శ్లోకాన్ని ఉపయోగించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ఎక్స్ లో ట్రోల్స్ చేస్తున్నారు. అయితే మరోవైపు, పురాణాల ప్రకారం శివపార్వతుల కుమారుడైన కార్తికేయుడు హిమాలయాల్లో జన్మించాడని, దేవుడిని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేమని మరికొందరు నెటిజన్లు నాగవంశీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఈ సున్నితమైన భక్తిరస సబ్జెక్ట్‌ను సాంస్కృతిక విలువలకు భంగం కలగకుండా ఎంతో జాగ్రత్తగా తెరకెక్కించాలని పలువురు మేకర్స్‌ను కోరుతుండగా, కేవలం ఒక్క పోస్టర్‌ను చూసి సినిమాను జడ్జ్ చేయవద్దని ఎన్టీఆర్ అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్ర వివాదంపై హారిక అండ్ హాసిని క్రియేషన్స్ టీమ్ ఇంకా ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వనప్పటికీ, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న క్రేజ్ మరియు అంచనాలు మాత్రం దేశవ్యాప్తంగా రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి.

# అల్లరి నరేశ్..మళ్లీ కామెడీ ట్రాక్

## కొత్త మూవీ రంభ ఊర్వశి మేనక ఫస్ట్ లుక్ విడుదల

కామెడీ కింగ్ అల్లరి నరేష్ మంగళవారం తన పుట్టినరోజును జరుపుకున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది. ఈ భారీ విజువల్ కామెడీ డ్రామాలో వెన్నెల కిషోర్, నరేష్ వికె, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఛోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




# నాగబంధంలో అద్భుతమైన పాత్ర నాది

## నటి నభా నటేశ్ ఆసక్తికర విషయాలు వెల్లడి

నేను నటించిన ఓ అరుదైన సినిమా 'నాగబంధం'. ఇందులో పార్వతి అనే వేద విద్యార్థిని పాత్రలో నేను కనిపిస్తా. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా పోరాడే ఆ పాత్ర కథకు కీలకం. ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసే ఆ పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. ఇలాంటి పాత్రలు మళ్లీ మళ్లీ చేయాలనుకున్నా వచ్చేవి కాదు. దర్శకుడు అభిషేక్ నామా ఈ కథ చెప్పిన తీరు, ఆయన విజన్ వినగానే నేను ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమాని థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకుల్లాగే నేనూ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని నటి నభా నటేశ్ అన్నారు. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా నేనెంతో గర్వపడేలా చేసే పాత్రనే 'నాగబంధం'లో చేశానని కథానాయిక నభానటేశ్ తెలిపారు. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె అవకాశాల్ని సొంతం చేసుకుంటూ తెరపై మెరుస్తోంది. ఇటీవల 'నాగబంధం'లో ఓ కథానాయికగా నటించింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 3న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తాను పోషించిన పార్వతి పాత్ర కోసం సిద్ధం కావడానికి రోజూ రెండు గంటలు సమయం పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవల్సి వచ్చేది. నమోరే... పాటతోపాటు మరో జానపద గీతం కూడా చేశా. ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా ఘనంగా ఉంటాయి. ఐదువేల మంది డ్యాన్సర్లతో నమోరే.. పాటని తెరకెక్కించిన విధానం, తెరపైన ఆ పాట సాగే విధానం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అలాంటి పాటలో నటించడం ఓ నటిగా నాకూ చాలా కొత్త అనుభవం. ఈ సినిమా కోసం దాదాపు 10 సెట్స్ నిర్మించారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ సెట్ నిజమైన ఆలయాన్ని తలపిస్తుంది. అక్కడ చిత్రీకరణ జరిగినన్ని రోజులూ మేమంతా నియమాలతో పనిచేశాం. పూర్తిగా శాకాహారమే తిన్నాం. రోజూ పూజ తర్వాతే అక్కడ చిత్రీకరణ మొదలయ్యేది. ఈ సినిమా నిర్మాణం, ప్రచారం నిర్మాతల అభిరుచికి అద్దం పడుతుందని నభా అన్నారు.



# అజయ్ దేవగణ్ చౌహాన్ టీజర్

## చిత్రంలో సంభాషణలపై క్షత్రియుల అభ్యంతరం



బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు నీరజ్ యాదవ్ తెరకెక్కిస్తున్న 'చౌహాన్' సినిమా టీజర్ విడుదలైన కొన్ని రోజుల్లోనే తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై క్షత్రియ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ చిత్ర టీజర్‌లో అజయ్ దేవ్‌గణ్ పలికిన 'పఠానులకు చెప్పండి, చౌహాన్ వస్తున్నాడు' అనే వివాదాస్పద డైలాగ్ సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్ని రేపుతోంది. కాశ్మీర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పెల్లెట్ గన్‌ల వాడకంపై ఉన్న సంభాషణలు, మతపరమైన అంశాలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని నెటిజన్లతో పాటు నటి స్వరా భాస్కర్ వంటి పలువురు ప్రముఖులు సైతం ఇప్పటికే విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజాగా క్షత్రియ పరిషత్ ఈ చిత్రంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేయడం సినిమా పరిశ్రమలో మరియు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనంగా మారింది. క్షత్రియ పరిషత్ తమ ప్రకటనలో ఈ చిత్రాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రస్తుత సమాజంలో స్వార్థపూరిత రాజకీయ లబ్ది కోసం, ఓట్ల వేట కోసం చౌహాన్ వంశం పేరును మరియు రాజ్‌పుత్ సమాజ అస్తిత్వాన్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడింది. రాజ్‌పుత్ చరిత్ర అనేది ఎన్నికల ప్రచారాలకు లేదా బాధ్యతారహితమైన మీడియా సంచలనాలకు వాడుకునే రాజకీయ వస్తువు కాదని వారు స్పష్టం చేశారు. చిత్ర నిర్మాతలు కేవలం వివాదాలు సృష్టించి లాభపడాలనే ఉద్దేశంతోనే ఇలాంటి సున్నితమైన అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌పుత్ వారసత్వాన్ని వివాదాలకు ఎరగా వేయకూడదని డిమాండ్ చేశారు. అయితే ఈ మొత్తం వివాదంపై మరియు క్షత్రియ పరిషత్ లేఖపై చౌహాన్ చిత్ర యూనిట్ కానీ, హీరో అజయ్ దేవ్‌గణ్ కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.

# టాక్సిక్ ఓ అద్భుతమైన అనుభం

## నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు

'కేజీఎఫ్' చిత్రాల విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంపై నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన 9 నిమిషాల కట్‌ను వీక్షించిన ఆమె, సినిమా విజువల్ ట్రీట్‌గా ఉండనుందని స్పష్టం చేశారు. ఈ సినిమాలో యశ్‌తో కలిసి పనిచేసిన తర్వాత, నేను ఆయనకు అభిమానిని అయ్యాను. అంతకుముందు ఆయనొక పెద్ద స్టార్, ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది అని మాత్రమే నేను అనుకునేదాన్ని. కానీ ఆయన పని చేసే విధానాన్ని, పనిపై ఆయనకున్న అంకితభావాన్ని కళ్లారా చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా తర్వాత యశ్ అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటారు. ఇటీవలే ఇందులో చిన్న సన్నివేశం చూశాను. నేను ఇప్పటి వరకూ అలాంటి విజువల్స్ ఏ సినిమాలోనూ చూడలేదు. ఆ సన్నివేశాలు అభిమానులకు కచ్చితంగా నచ్చుతాయని హ్యూమా అన్నారు. ఆగస్టు 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో యశ్ రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ముస్తాబైన ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించారు. కియారా, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.

------



# సమంత ప్రెగ్నెంట్ అని తెలిసాక జాగ్రత్త పడ్డాం

## మా ఇంటి బంగారం షూటింగ్‌పై నందినిరెడ్డి వెల్లడి



అగ్ర కథానాయిక సమంత తల్లి కానున్న విషయం తెలిసాక..మా ఇంటి బంగారం' షూట్‌లో ఆమె కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నామని దర్శకురాలు నందినిరెడ్డి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఈ సినిమా షూటింగ్ సమయంలో సమంత ఈ గుడ్‌న్యూస్ తనకు చెప్పారని.. ఎవరికీ చెప్పొద్దన్నారని

9 గంటలకు షూట్ ప్రారంభమవుతుందంటే సమంత కచ్చితంగా ఆ సమయానికి సెట్‌లో ఉంటారు. ఈ చిత్రంలో తస్సాదియా సాంగ్ షూటింగ్ అప్పుడు సమంతకు జ్వరం వచ్చిందని 11.30కు వస్తారని అన్నారు. నాకేమో టెన్షన్.. మొదట ఈ పాట 4 రోజులు చేయాలని అనుకున్నాం. షెడ్యూల్ కారణంగా రెండు రోజులకు కుదించాల్సి వచ్చింది. ఒకవైపు సామ్ హెల్త్ బాలేదు.. ఎలా పూర్తవుతుందా అని టెన్షన్ పడ్డాను. చెప్పినట్లే 11.30కు వచ్చి షూట్ కంప్లీట్ కాగానే వెళ్లిపోయింది. మళ్లీ రెండోరోజు రాగానే జ్వరం తగ్గిందా.. ఎందుకు అలా తరచూ వస్తోంది అని అడిగాను. 'జ్వరం కాదు.. నేను ప్రెగ్నెంట్‌ని. ఈ విషయం ఎవరికీ చెప్పకు' అని సమంత చెప్పింది. నాకు చాలా ఆనందం వేసిందని నందినిరెడ్డి అన్నారు. సమంత నాకు ఆ మాట చెప్పగానే డ్యాన్స్ మాస్టర్ దగ్గరకు వెళ్లి ఆమెకు ఆరోగ్యం బాలేదు. తనతో ఎక్కువ రిహార్సల్స్ చేయించొద్దు అని చెప్పాను. చిన్నచిన్న స్టెప్స్‌తో కంటిన్యూ చేద్దామని చెప్పా. సమంత మార్నింగ్ సిక్‌నెస్‌తోనే ఆ పాట పూర్తి చేసింది. కార్ యాక్సిడెంట్ సీన్, ఛేజింగ్ సన్నివేశం కూడా తర్వాత షూట్ చేసినవే. చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. 3.30 తర్వాత నీడలో షూట్ చేశాం. ఆమె ఎక్కువ ఒత్తిడికి గురికాకుండా చూసుకున్నాం అని నందినిరెడ్డి చెప్పారు. సమంతను బెస్ట్‌గా చూపించాలనే ఏకైక ఉద్దేశంతోనే ఈ చిత్ర బృందమంతా వర్క్ చేసినట్లు తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com